# అక్షర సిరులు

## డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థినుల
## కవితా సంకలనం

***సలహాదారులు***

డా॥ ఎ.రమాదేవి
చైర్ పర్సన్

జె.ఎస్. సుధాకరుడు
కరస్పాండెంట్ & సెక్రటరి

డా. కె. ఝాన్సిరాణి
అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ప్రిన్సిపాల్ I/C

***సంపాదకులు***

అలివేణి మబ్బు
అధ్యక్షులు, తెలుగు శాఖ

**తెలుగు శాఖ**
**ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ & సైన్స్ మహిళా కళాశాల**
ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాద్

**AKSHARA SIRULU**
*A collection of poems by degree 3rd year students*

Editor : **Aliveni Mabbu**

*Published by:*
**Self-Published**

*Publisher's Address :*

**Aliveni Mabbu**
**Head Department of Telugu**
**Andhra Mahila Sabha Arts & Science college for Women**
Osmania University Campus, Hyderabad.
Cell : 8919733400
Email : maamsdc@gmail.com

Layout & *Cover Design :*
**Akshara Grafix**
Nallakunta, Hyderabad - 44.
Cell : 9010444395

*Printing :*
**Sai Thirumala Printers**
Chikkadapally, Hyderabad - 20.
Ph : 040-66637672

ISBN : 978-93-5780-477-6

First Edition : 2023

Copies : 500

Price : Rs. 100/-

© **Aliveni Mabbu**

# విషయసూచిక

❖ సహాయకులు – **డా. సిహెచ్ భిక్షపతి,** 7

*అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్*

*శేర్లింగంపల్లి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, హైదరాబాద్.*

❖ శుభాకాంక్షలు – **జొన్నలగడ్డ సత్య సుధాకరుడు,** కరస్పాండెంట్ అండ్

సెక్రటరీ, ఆంధ్ర మహిళాసభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల 8

❖ అభినందనలు – **డా॥ కె. ఝాన్సీ రాణి** 9

*అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్*

*ప్రిన్సిపాల్ I/C, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల,*

*ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాద్*

❖ అక్షరాల సిరులు – **డా॥ ఎన్. రజని** *(MA, M.Phil, Ph.D)* 11

*అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు*

*ఇంచార్జి డైరెక్టర్, WDEC, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ*

❖ తరగని సంపద – **డాక్టర్ పి రాజ్యలక్ష్మి** 15

*హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, ఐ క్యు. ఎ సి కోఆర్డినేటర్*

*అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్*

*ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్*

*ఉస్మానియా యూనివర్సిటీ.*

❖ కవితల హరివిల్లు – **డాక్టర్ వై. వసుంధర** 17

*అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్*

*ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల*

❖ కవితా సిరులు – **ఎం. అలివేణి,** తెలుగుశాఖ అధ్యక్షులు,

ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల 19

❖ కృతజ్ఞతలు – **ఎం. అలివేణి,** తెలుగుశాఖ అధ్యక్షులు,


ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల 21

❖ **కవితలు**

| | |
|---|---|
| తరగని జ్ఞాపకాలు | 23 |
| ఓ కరోనా | 26 |
| అమ్మ | 27 |
| చదువు | 28 |
| స్నేహం | 29 |
| కులం కన్నా గుణం మిన్న | 30 |
| అమావాస్యలో వెన్నెల | 31 |
| చరవాణి | 32 |
| మోసం | 33 |
| చదువు | 34 |
| ఏమని రాయను | 35 |
| నీ ప్రేమకై... | 37 |
| నొప్పి | 38 |
| నాన్న | 39 |
| కనురెప్ప రక్షణ నే నాన్న | 40 |
| ప్రపంచం | 40 |
| మా ఊరు | 41 |
| హృదయం | 41 |
| వాన | 42 |
| అమ్మ | 42 |
| అమ్మ గొప్పతనం | 43 |
| అనిపిస్తుంది | 43 |
| సమాజానికి ఆదర్శం నాన్న | 44 |
| ఓ మనిషి... | 45 |
| ధనమేరా అన్నింటికి మూలం | 46 |
| స్నేహం | 47 |
| పేదరికం | 48 |
| వీధి సైనికులు | 49 |
| కూతురు | 51 |
| మేల్కొనరా ఓ నరుడా మేల్కొను | 52 |
| ప్రకృతి | 54 |
| మా అమ్మ! | 55 |
| రైతే రాజు రాజే రారాజు | 56 |
| నవ సమాజం | 57 |
| అమ్మ | 58 |
| స్వార్థం | 59 |
| అనుభవం | 59 |
| విద్య | 60 |
| మామ ఓ చందమామ | 61 |
| అన్నయ్య | 62 |
| స్నేహం | 62 |
| మొదటిసారి | 63 |
| ప్రేమ | 64 |
| రైతు కష్టం | 65 |
| జీవిత పయనం | 66 |
| నాన్న | 67 |
| రైతు | 68 |
| ఫోను | 69 |
| నగరం (హైదరాబాద్) | 69 |
| జీవితం | 70 |
| నాన్న ప్రేమ | 71 |
| పల్లెటూరి గొప్పతనం | 72 |
| అమ్మ | 73 |

| | | | |
|---|---|---|---|
| ఈశ్వరా... | 74 | ఒక్క మొక్కైనా పెంచరా | 96 |
| రైతు | 75 | అమ్మ ప్రేమ | 96 |
| విద్య | 76 | మన ఊరు | 97 |
| తల్లిదండులు | 77 | వందనం | 98 |
| అమ్మ | 78 | విద్య | 99 |
| మా ఊరు | 79 | స్నేహం | 100 |
| ఓ చిన్నది | 80 | నాన్న | 101 |
| అమ్మ | 81 | నీకు – నువ్వు | 101 |
| సైనికులు | 81 | బాల్య స్మృతులు | 102 |
| స్నేహితుడు | 82 | ఫలితం | 103 |
| గురువు | 82 | మోసపు సమాజం | 103 |
| డాక్టర్ | 83 | రైతు బాధ | 104 |
| ఊరు నీరు | 84 | కోపం | 105 |
| చదువు – చెరువు | 84 | విలువైన ప్రేమ | 105 |
| అబద్ధపు అలలు | 85 | యోగ్యము | 106 |
| పేమ్రకు మరో పేరు నాన్న... | 86 | ఆనందం | 107 |
| చెట్టే.. దేశ పగ్రతికి మెట్టు | 87 | బంధం | 107 |
| స్నేహబంధం | 88 | పరిచయం | 108 |
| మార్పు | 89 | సమయం | 108 |
| మామ ఓ చందమామ | 89 | గమ్యం | 108 |
| నాన్నకు ప్రేమతో వ్రాయునది | 90 | నమ్మకం | 110 |
| అమ్మ | 91 | కోపం | 110 |
| పాదరక్షలు | 92 | నాన్న | 111 |
| ఇంటర్నెట్ అంతర్జాలం | 93 | రత్నాల వీణ | 112 |
| చదువు | 94 | ఓ కర్షకా | 113 |
| రైతు | 94 | నోటు | 115 |
| బాల్యం | 95 | ఓ మానవ | 115 |

| | |
|---|---|
| వృక్షము | 116 |
| మా పల్లె | 117 |
| ఓ కర్షక | 119 |
| గర్భాలను తన్నిన కాళ్ళు | 119 |
| కురుక్షేత్ర యుద్ధపు వెన్నుపోటు | 120 |
| నాన్నా | 121 |
| విజయం | 122 |
| ప్రేమ | 123 |
| నిశీధినై | 124 |
| డబ్బు - ఇదో జబ్బు | 125 |
| స్త్రీ | 126 |
| జీవితం | 126 |
| అమ్మ | 127 |
| దీపం | 127 |
| దేనికి ఓటు | 128 |
| జనయిత్రి | 129 |
| అమ్మ ప్రేమ | 130 |
| నేస్తం | 130 |
| దేవుడు | 131 |
| చెట్టు | 131 |
| వర్షం | 132 |
| స్నేహ బంధం | 133 |
| స్నేహం | 133 |
| అమ్మ | 134 |
| అమ్మమ్మ | 134 |
| ప్రకృతి | 136 |
| శాశ్వతం ఏది కాదు | 137 |
| స్నేహం | 138 |
| ప్రకృతి | 139 |
| అమ్మ | 141 |
| యువత భవిష్యత్తు ఎటువైపు | 142 |
| కృషి | 143 |
| డబ్బు | 144 |



**డా. సిహెచ్ భిక్షపతి**
*అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్*
*శేర్లింగంపల్లి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్*
*హైదరాబాద్*

# సహాయకులు

జీవితాన్ని ఒక ఉన్నత స్థానంలో ఉంచేది విద్య. సమాజంలో విలువలను, జ్ఞానాన్ని, గౌరవాన్ని చేకూర్చేది విద్య. అందుకే, విద్యార్థులు విద్యను నేర్చుకొని నలుగురికి పంచుతూ నిత్య విద్యార్థిగా మెలకువలు నేర్చుకుంటూ సాహిత్యంలో భాగస్వాములు కావాలని, విద్యార్థులు రాసిన ఈ కవితా సంకలనం ముద్రించడంలో ఆర్థిక సహాయం చేసిన నా భర్త డా॥ సిహెచ్. భిక్షపతి (అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, షేర్ లింగంపల్లి, హైదరాబాద్ గారికి కృతజ్ఞతలు.

**– అలివేణి మబ్బు**
*అధ్యక్షులు తెలుగు శాఖ*
*ఆంధ్ర మహిళ సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల*



**జొన్నలగడ్డ సత్య సుధాకరుడు**
*కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ*
*ఆంధ్ర మహిళాసభ ఆర్ట్స్ అండ్ సైన్స్*
*మహిళాకళాశాల*

# శుభాకాంక్షలు

దుర్గాబాయమ్మ గారు కన్న కలలు నిజం చేస్తూ శతాధికంగా మన ఆంధ్ర మహిళా సభ కళాశాల విద్యార్థినులు మంచి అవగాహనతో, వైవిధ్యంతో కవితలను రాయడం మిక్కిలి ముదావహం. సమీప భవిష్యత్తులో పట్టభద్రులు కాబోతున్న ఈ విద్యార్థినులు చక్కని కవితలు రాసారు. ఈ కవితలు రాసిన విద్యార్థినులు అందరికి శుభాశీస్సులు, అభినందనలు.

వీరందరూ కూడా మరింత ప్రతిభ చూపిస్తూ, తమ భావి జీవితంలో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, భగవంతుడు ఆశీర్వదించాలని నా పరాత్పరుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఈ కవితలను పరిశీలించి క్రోడీకరించి పరీక్షించి పుస్తకంగా ముద్రణ చేయించిన శ్రీమతి అలివేణి గారు అభినందనీయులు.

అదేవిధంగా ఈ పుస్తక ప్రచురణలో సలహాలు అందించిన మన కళాశాల ప్రధాన అధ్యాపకులు, అధ్యక్షులు, మరెందరు మహానుభావులందరికీ నా నమోవాకాలు అర్పిస్తున్నాను.

**శుభం భూయాత్**




**డా॥ కె. ఝాన్సీ రాణి**

*అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్*

*ప్రిన్సిపాల్ I/C*

*ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల,*

*ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాద్*


# అభినందనలు

భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక న్యాయకర్త, పద్మవిభూషణ డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ గారు స్త్రీల విద్య కోసం, స్త్రీల అభ్యున్నతి కోసం, స్త్రీలు చదువుకొని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలనే గొప్ప ఆశయంతో స్థాపించిన విద్యా సంస్థ “ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల”. ఈ ఆంధ్ర మహిళా సభ కళాశాలలో చదువుతున్న తృతీయ సంవత్సర విద్యార్థినులు రాసిన ఈ కవితా సంకలనాన్ని తెలుగు శాఖ అధ్యక్షురాలు ఎం. అలివేణి వెలువరించడం అభినందించదగ్గ విషయం.

తృతీయ సంవత్సర విద్యార్థినులు రాసినటువంటి ఈ కవితలు చక్కని పదాల అల్లికతో, లయాత్మకమైన పదాల కూర్పుతో, దేశం గురించి, రైతుల గురించి అమ్మా, నాన్నల అనుబంధాల గురించి, చెత్త ఏరుకునే వీధి సైనికుల గురించి, ఇంకా ఎన్నెన్నో అంశాల మీద వయసులో చిన్న వారైనా పరిణతి చెందిన మనోభావాలతో, ఆలోచనల వైవిధ్యంతో వారి కవితలు సిరి సంపదల వలె తమ కలాల నుంచి "అక్షర సిరులు" అనే కవితా సంకలనంగా జాలువారాయి. ఈ కవితా సంకలనం తెస్తున్న విద్యార్థులకు ఆశీరాభివందనం. విద్యార్థులలో కవిత్వ రచనా సృజనాత్మకతను పెంపొందింపజేసిన తెలుగు శాఖ అధ్యక్షురాలు అలివేణి ని మనసారా ప్రశంసిస్తున్నాను.



**డా॥ ఎన్. రజని**
(MA, M.Phil, Ph.D)
*అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు*
*ఇంచార్జి డైరెక్టర్,* WDEC
*అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ*

# అక్షరాలా సిరులు

"అక్షర సిరులు" కవితా సంపుటి, డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థినులు రాసిన కవితా సిరులు అవి. కవితా సిరులు ఎందుకు అంటున్నానంటే నిజంగానే ఆ వయసులో వారి అనుభవం, వారి రచనా విధానం, వారి విషయ వైవిధ్యం, ఇవన్నీ నిజంగానే అక్షరాలా సిరులు.

ఒక్కొక్క విద్యార్థిని తనదైన ప్రత్యేకతను చాటుకుంది.

అమ్మ, నాన్న, వృక్షాలు, కరోనా, ప్రకృతి, ప్రేమ, రైతులు, ముఖ్యమైన అంశాలుగా విద్యార్థినులు కవితలు రాసారు.

నిజానికి ఆంధ్ర మహిళాసభ కళాశాలలో నగరం నడిబొడ్డులో, చదువుతున్న పిల్లలకు సమాజం పట్ల, సమాజ

సమస్యల పట్ల, మానవ సంబంధాల పట్ల, ముఖ్యంగా వారి కన్న తల్లిదండ్రుల పట్ల ఉన్న భావనలో, ఆర్ద్రత ఇవన్నీ చూస్తుంటే ముచ్చటగా అనిపిస్తుంది.

ఇప్పటి తరం యువతకు సమాజం పట్ల ఉన్న ఆర్ద్రత నిజంగా అవసరమైనదే, అట్లాంటి విద్యార్థినులను, వాళ్ళ సృజనాత్మక శక్తిని వెలికి తీసి, వాళ్లను కవులుగా మలిచిన తెలుగు శాఖ ఉపన్యాసకురాలు అలివేణిని కచ్చితంగా అభినందించాల్సిందే.

సోమ కీర్తి చందన "ఏమని రాయను" అంటూనే మొత్తం దేశాన్ని గురించి ఆలోచించే విధంగా కవిత రాస్తుంది.

నా ఈ దేశాన్ని గూర్చి పాడలేను, నీ ఆదేశాన్ని మన్నించలేను- అంటూ మహాకవి రాసిన పంక్తులు గుర్తుకొచ్చే విధంగా ఈ కవిత సాగుతుంది. 75 ఏళ్ల అమృత మహోత్సవాన్ని, స్వతంత్రాన్ని, ఘనంగా జరుపుకుంటున్న ఈ నా దేశంలో ఇంకా కుండల పద్ధతి నడుస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యమే కరువైంది.

ఎం. అనితకు ఇలా అనిపిస్తుంది ఆకాశం అంచుల్ని, మెరిసే చుక్కల్ని, ఏదైనా సాధించాలని ఉంది. అన్నింటిని గెలవాలని అనిపిస్తూ ఉంటుంది. అంటే జీవితం పట్ల ఉన్న ఒక దృక్పథం చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

బి.లిఖిత ధనమేరా అన్నిటికి మూలం. అనే శీర్షిక పెట్టి – ధనం ఇవ్వలేని ఎన్నో విషయాలను చాలా స్పష్టంగా వ్యక్తపరుస్తుంది.

ఇవ్వగలదా ఆనందాన్ని ధనం
నేర్పగలగా మంచి మర్యాద ధనం
సంపాదించగలగా నిజమైన స్నేహాన్ని ధనం
కొనగలదా కాలాన్ని ధనం
ఆపగలదా చావును ధనం.....

అంటూ మౌళికమైన ప్రశ్నలను సంధిస్తుంది.

డి. గౌతమి రాసిన అద్భుత కవిత 'వీధిసైనికులు' చెత్త కాగితాలు ఏరుకునే కార్మికులను "వీధి సైనికులు"అని సంబోధిస్తుంది.

ముక్కు భరించలేని వాసనున్న ప్రతి చెత్త కుప్పను పలకరిస్తారు...

సూర్యుడుపోయినా, చీకట్లు కమ్మినా సంచి నిండేదాకా వీధి పోరాటం ఆగదు...

సంచి నిండాక కళ్ళల్లో సంతోషపు వెలుగు దీపాలు...

హాయిగా నిద్రలోకి జారుకునేటప్పుడు తిన్నామనే ఆనందం ఒకవైపు, రేపు ఎట్లా అనే భయం ఇంకోవైపు రోజు జరిగే యుద్ధమే తరాలు మారిన, నుదుటి రాతలు మారని పేద సైనికులు – వీధి సైనికులంటూ, నిజంగా ఆ కార్మికుల కోసం తన మనసులో ఉన్న ఆర్తి, ఆవేదన తన కవిత్వంలో చాలా స్పష్టంగా వివరించింది.

జి. భావన 'ప్రకృతి' ని తన భావ చిత్రాలతో బంధించింది. ఆ 'బావన'నే తన తల్లి గురించి రాసిన కవితలు శారీరకంగా దూరమైన మానసికంగా తోడు ఉండి నడిపిస్తుంటివి నువ్వు ఇచ్చిన ప్రేరణ, నువ్వు లేని లోకంలో ముందుకు నడుపుతున్నాయి అమ్మ– అంటూ తన తల్లి భౌతికంగా దూరమైన తన మనసులోనే ఉందనే భావనలో జీవిస్తూ ఆ భావాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తుంది.

పంచరత్నాల అభిజ్ఞ – 'రైతు' గురించి ఆలోచిస్తూ రచయిత, శిల్పి, వైద్యుడు ఎన్ని రంగాలున్నా అందరికీ అన్నం పెట్టేది రైతు, మానవాళికి మహోత్తర శక్తి రైతు, విరామ మెరుగక శ్రమించేది రైతు అంటూ రైతన్నల గొప్పతనాన్ని అద్భుతంగా చిత్రిస్తుంది.

ఎం.ప్రవళిక అమ్మకు, సైనికులకు స్నేహితునకు, గురువు, డాక్టర్ల నిర్వచనాలను ఇస్తుంది.

'మార్పు' అనే కవితలో శ్రీలేఖ ఒక గొప్ప ఆశను కలిగిస్తుంది. రేపటి లోకం మాదే, హింస, ఉగ్రవాదాలు తరిమేస్తాం. ప్రపంచాన్ని సమ సమాజంగా మారుస్తాం... అంటూ కొత్త నమ్మకాన్ని కలిగిస్తుంది.

నాన్నకు ప్రేమతో– అంటూ నాన్న మీది ప్రేమను ఉత్తరంలో వ్యక్తపరుస్తుంది: ఇరిగి శ్రావణి.

'నీకు –నువ్వు' అనే కవితలో జి. ప్రభ అసలు మొత్తంగా మానవ స్వభావాన్నే, మానవులలో ఉన్న సహజ గుణాన్ని వ్యక్తపరచడమే కాదు అందరు, అందరికీ నచ్చాల్సిన అవసరం లేదు, రామ, రావణులను, కృష్ణ, కంసులను ప్రతీకలుగా పోలుస్తూ ఎవరో మెచ్చాలని, నచ్చాలని చూడనవసరం లేదు నీకు నువ్వు నచ్చినట్టు ఉంటే చాలు అంటూ ఒక గొప్ప జీవిత సత్యాన్ని బోధిస్తుంది.

కల్కోట లహరిక అన్నిటికీ నిర్వచనాలు ఇస్తుంది. బంధాలకు, పరిచయాలకు, సమయాలకు, నమ్మకాలకు అన్నింటితోపాటు ఆనందానికి ఇచ్చిన నిర్వచనం చాలా అద్భుతంగా చెప్పింది. ఆనందం సిరులతో రాదు, ఆనందం ఆపదలో ఉన్న వారి కల నెరవేర్చినపుడు కలుగుతుంది అని చెప్తుంది.

పి.వాణి వర్ష తెలంగాణ రత్నాల వీణ అమరులు కలలు కన్నా మన తెలంగాణ అంటూ–దాశరథి కవితా వాక్యాలు నెరవేరిన తెలంగాణగా వ్యక్తపరుస్తుంది.

జి. అపురూప స్నేహ బంధాన్ని చిరునవ్వుతో పోలుస్తుంది.

వర్షిత అమ్మ, అమ్మమ్మలతో తనకున్న అనుబంధం ఎంతో ఆర్ద్రంగా చెప్తుంది.

జీవితంలో ఏదీ శాశ్వతం కాదనే జీవన సత్యాన్ని శ్రావణి "జీవితం" కవితలో తెలుపుతుంది.

ఇక్కడ చెప్పిన కవితలే కాదు. ప్రతి ఒక్కరు కవులే, అందరివీ ఇక్కడ చెప్పలేము కనుక కొందరివే ఉదహరించినందుకు ఇతర విద్యార్థులు బాధపడనవసరం లేదు. ఈ పుస్తకంలో ప్రతి కవిత అక్షరాల సంపదనే...

దాదాపు 140 వరకు ఉన్న కవితలు 100 మంది దాకా కవులు రాసిన ఈ అక్షర సిరులు అన్నిటికన్నా మిన్నవైనా, గొప్పవైన సిరులే. ఈ అక్షరాల సంపదలోకి, అక్షరాలలోకి మీ అందరినీ ఆహ్వానిస్తూ, ఈ చిన్నారి విద్యార్థులందరూ జీవితంలో గొప్ప కవులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, సామాజిక స్పృహ కలిగిన కవులుగా తమ అక్షరాల సిరులను పండించాలని మనసారా కోరుకుంటూ ఈ అక్షరాలలోకి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను.



**డాక్టర్ పి రాజ్యలక్ష్మి**

*హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, ఐ క్యు. ఎ సి కోఆర్డినేటర్*

*అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్*

*ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్*

*ఉస్మానియా యూనివర్సిటీ.*

# తరగని సంపద

విద్యార్థులు కవితలు రాయడం చదవడం అలవాటుగా పెట్టుకుంటే మంచి ప్రజ్ఞ సామర్థ్యం పెంపొందుతుంది. "అక్షర సిరులు" తరగని సంపద. "క్షయం" లేని అక్షరం సిరి రూపంలో మనతో ఉంటే అంతకన్నా కావాల్సింది ఏముంది. డిగ్రీ స్థాయిలోనే విద్యార్థునులు కవితలను రాసి అక్షరసిరులు" అనే కవితా సంకలనంగా తీసుకురావడం మంచి పరిణామం.. కంప్యూటర్ యుగంలో పుస్తక పఠనం అలవాటు తప్పిపోతున్న తరుణంలో తెలుగు శాఖ అధ్యక్షురాలు ఎం అలివేణి మరియు విద్యార్థులు చేసిన ప్రయత్నం అభినందనీయం.

ఈ కవితలలో "బి.కుమారి రాసిన 'అమ్మ' కవిత, సిహెచ్. హరిత రాసిన 'నాన్న' కవిత, ఎం.శ్రేష్ట రాసిన 'మా ఊరు కవిత',

మానవ సంబంధాలు, జె.భవాని రాసిన 'స్నేహం' కవిత, డి.గౌతమి రాసిన 'వీధి సైనికులు' కవిత, కీర్తి చందన రాసిన, 'ఈ దేశం ఎటు పోతుంది' మొదలైన అనేక అంశాల మీద కవితలు రాసిన ఈ చిన్నారి చిరంజీవులు ముందు తరానికి ఆదర్శప్రాయులు.

నేటి సమాజంలో మానవీయ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారుతున్న సమయంలో దేనిని ఆశించకుండా విద్యార్థులకు సాహిత్యంలో మంచి అవగాహన కల్పించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిన తెలుగుశాఖ అధ్యక్షురాలు ఎం. అలివేణిని మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో వారు ముందు తరాలకు కూడా దిక్సూచి లాగా ఉండాలని ఆశిస్తూ మా కళాశాలలో ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.



**డాక్టర్ వై. వసుంధర**
*అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్*
*ఆంధ్ర మహిళా సభ హోట్ సెండ్ సైన్స్ మహిళా కళాశాల.*

# కవితల హరివిల్లు

ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ, బిబిఏ అన్ని గ్రూప్‌ల విద్యార్థినులు అత్యంత ఉత్సాహంతో, మేధస్సుతో, సృజనాత్మకతతో వివిధ అంశాలైన "అమ్మ, నాన్న, స్నేహం, రైతు, నా ఈ దేశం ఎటు పోతుంది, చరవాణి, చదువు, మోసం, ప్రేమ, ప్రపంచం, మా ఊరు, పేదరికం, వీధి సైనికులు, కూతురు, ప్రకృతి, స్వార్థం, జీవితం" గురించి కవితలను రాసి వారిలో ఉన్న కొత్త ఆలోచనలకు ఊపిరి పోసిన విద్యార్థినులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

విద్యార్థినులతో కవితలు రాయించి వారిలో నూతన ఆలోచన దృక్పథాన్ని పెంపొందించి, సృజనాత్మక ధోరణిని అలవాటు చేసి, వారి విద్యా విధానంలో నూతన ఒరవడిని పెంపొందిస్తూ,

ప్రోత్సహిస్తూ తన నిరంతర కృషితో, ఓర్పుతో, సహనంతో విద్యార్థినులను నడిపిస్తూ, తనదైన శైలిలో విద్యార్థినుల మనోభావాల నుంచి వచ్చిన ఆలోచనలను పుస్తక రూపంలో కవితా సంకలనంగా తీసుకు వస్తున్న తెలుగు శాఖ అధ్యక్షురాలు అలివేణి గారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కవితా సంకలనంలోవిద్యార్థినులు రకరకాల ఆలోచనలతో రాసిన కవితలన్నీ కలిసి ఓ 'అందమైన కవితలహరివిల్లు' లా ఈ "అక్షర సిరులు' కవితా సంకలనం ఉంది. విద్యార్థినులచే భవిష్యత్తులో మరెన్నో ప్రోత్సాహకరమైన కవితలను రాయిస్తూ, వారిలో ఉన్న మేధాశక్తిని వెలికి తీస్తూ సమాజ హితంలో సాహిత్య భాగస్వాములుగా వారిని తీర్చిదిద్దాలని, కోరుకుంటున్నాను.



**ఎం.అలివేణి**
తెలుగుశాఖ అధ్యక్షులు
ఆంధ్ర మహిళాసభ ఆర్ట్స్ అండ్ సైన్స్
మహిళా కళాశాల.

# కవితా సిరులు

కష్టజీవికి ఇరువైపులా నిలిచేవారే కవి. అని కొత్త నిర్వచనం ఇచ్చిన ప్రజాకవి శ్రీశ్రీ 'ఏది దానంతటట తానే నీ దరికి రాదు' శోధించి సాధించాలి' అన్నారు. అంతేగాక 'కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిల్ల, కావేరి కవితకనర్హం.' 'హీనంగా చూడకుదేన్ని. కవితామయమోయ్' అని అన్నట్లు ఆ స్ఫూర్తితో విద్యార్థునులు వివిధ అంశాలపైన కవిత్వం రాసేలా చేయాలనే నా ప్రయత్నాన్ని ప్రారంభించాను.

ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల తెలుగు అధ్యాపకురాలిగా ప్రతిరోజు తరగతి గదిలో పాఠాలు బోధిస్తూనే పాఠ్యాంశంలో భాగంగా, కొంత సమయాన్ని, కవితలను ఎలా రాయాలి, పదాలను ఎలా కూర్చాలి, రచనా సామర్థ్యం ఎలా పెంపొందించుకోవాలి, సమాజానికి సాహిత్యం

ఎంత అవసరం అనే విషయాలను విద్యార్థులతో చర్చిస్తూ, వారిలోని ప్రతిభను బయటికి తీయడానికి ప్రయత్నిస్తూ, కవితలను రాసే చైతన్యాన్ని అందిస్తూ ఈ కవితలను రాయించడం జరిగింది. రాసిన కవితలను ఒక పుస్తక రూపంలో తీసుకురావాలి అనేది నా సంకల్పం. నా ప్రయత్నంలో ఇది రెండవది. మొదటి కవితా సంకలనం "కవితా ఓనమాలు" (21/5/2022).

ఈ "అక్షర సిరులు" (2023) కవితా సంకలనం రెండవది. ఇలా అసైన్మెంట్‌లో భాగంగా కవితలను రాయించే ప్రాజెక్టు వర్క్‌ను విద్యార్థినులకు చెప్పగానే ఏంతో ఉత్సాహంతో, సమయస్ఫూర్తితో వారికి అప్పజెప్పిన కవితా రచనపై అంకితభావంతో అంశాలను తీసుకొని అమ్మ, నాన్న, స్నేహం, దేశం, ప్రేమ, చెట్టు, భూమి, రైతు, ఊరు, గురువు, చదువు మొదలైన అంశాల మీద వారి అవగాహన మేరకు కవితలను రాసి నాకు అందించడం జరిగింది. ఇట్లా విద్యార్థినులు వారి కవితలను సిరి సంపదల్లా, అక్షర సిరులను కురిపించిన మా రెండవ కవిత సంకలనమే "అక్షరసిరులు".

"అనగనగా రాగ మతిశయిల్లుచుండు
తినగా తినగా వేమ తీయ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన"

అని "వేమన" అన్నట్టుగా ఇది మా విద్యార్థినుల సాధనా ఫలితం.

మా విద్యార్థినులు మట్టిలో మాణిక్యాల లాగా, చీకటిలో చిరుదివ్వెల్లాగా, వారి సృజనాత్మక నైపుణ్యాన్ని రచన పై పెట్టి సాహిత్యంలో భాగమవుతూ ఇంకా ముందుకు సాగాలని, సమాజానికి తమవంతుగా ఉపయోగపడాలని కోరుకుంటూ మా విద్యార్థులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఆశీర్వదిస్తున్నాను.

# కృతజ్ఞతలు

ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళ కళాశాల, డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థినుల చేత రాయించి తీసుకొచ్చిన "అక్షర సిరులు" కవితా సంకలనానికి ఆర్థిక సహాయాన్ని అందించిన నా భర్త డా. సిహెచ్. భిక్షపతి అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ పొలిటికల్ సైన్స్ (GDC కాలేజ్ శేర్లింగంపల్లి) గారికి ధన్యవాదాలు.

"అక్షర సిరులు" కవితా సంకలనంలో ముందుమాట రాసిన కళాశాల సెక్రటరీ, ఆంధ్రమహిళా సభ మహిళా కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ జె.సుధాకరుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

అలాగే ముందుమాట రాసిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ ఎన్. రజని గారికి ధన్యవాదాలు. ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ పి.రాజ్యలక్ష్మి గారికి, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ డాక్టర్ వై. వసుంధర గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నన్ను ప్రోత్సహిస్తూ ఉండే అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ పి.రాజ్యలక్ష్మి గారికి, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ కే.కరుణాదేవి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు పని మొదలుపెట్టినప్పటి నుండి నా ప్రతి మాటను ఎంతో ఓపికతో వింటూ, నన్ను ప్రోత్సహించే, అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ పొలిటికల్ సైన్స్. వసుంధర గారికి, అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ కామర్స్ డా.జె.సరిత గారికి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్ జి.హిమబిందు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. పత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఇతర శాఖ అధ్యాపక బృందానికి, మరియు బోధనేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు.

పుస్తక ప్రచురణలో సలహాలు, సూచనలు అందించిన ఏ.వి కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డా.బి. జ్యోతి గారికి, తెలుగు శాఖ అధ్యక్షులు డా.లక్ష్మీ విజయ గారికి, డా. వై.సత్యనారాయణ గారికి, డా. ఏ.చంద్రయ్య గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

పుస్తకానికి అక్షర దోషాలు చూసిన తమ్ముడు నాగరాజుకి, తమ్ముడు నరేష్‌కి, సోమకీర్తి చందన, భూమిక, కీర్తన, రవళిలకు ధన్యవాదాలు. అలాగే నన్ను ప్రోత్సహించే స్నేహితురాలు భాగ్యకు ధన్యవాదాలు.

పుస్తక ప్రచురణలో ఎంతో సహనంతో అక్షర దోషాలు లేకుండా డిటిపి చేసిన అక్షర గ్రాఫిక్స్ ఉపేందర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

నాకు ప్రతి పనిలో మొదటి నుండి పూర్తి అయ్యేవరకు సహకరించే నా కుమారులు సి.హెచ్. అభిజిత్, సి.హెచ్. సుజయ్‌లకు ఆశీస్సులు.

డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినిలకు, పాత్రికేయులకు అందరికీ ధన్యవాదాలు.

సంపాదకులు<br>
**ఎం.అలివేణి**<br>
తెలుగు శాఖ అధ్యక్షులు<br>
AMSASCW

# తరగని జ్ఞాపకాలు

మరువలేనిది నీ ప్రేమ
వీడనిది నీ బంధం
వీడవనిది నీ జ్ఞాపకాలు
అమ్మ నాన్నలను మించిన
ప్రేమను చూపించావు...
ఆత్మీయులు, గుర్తురానంతగా...
ఆదరించావు..
ఆడుకునే
వయస్సులో
బొమ్మావయ్యావు
నడక సాగించే వయస్సులో
బాటవయ్యావు...
అమ్మకు
ప్రేమను పంచావు
నాన్నకు మించిన
నమ్మకానివయ్యావు...
నేను ఆడుతుంటే
ఆనందించావు...
పాడుతుంటే

మురిసిపోయావు..
నా భవిష్యత్తు కోసం
ఆరాటపడ్డావు...
ఏడున్నా కుశలమని
దీవించావు.
నీ వ్యంగ్యపు మాటలతో
నవ్వించావు...
నా వెర్రితనాన్ని ఎక్కిరించావు..
అమ్మలా ముస్తాబు చేశావు.
నాన్నలా సమాజాన్ని చూపించావు
అన్నలా కబుర్లు చెప్పావు
తమ్ముడిలా తోడున్నావు..
స్నేహితుల వలె చెలిమినిచ్చావు.
ఖాళీ సమయంలో
కథలు చెప్పావు..
ఆట సమయంలో
వయస్సు మర్చి నాతో గంతులు వేసావు.
మాటకు సామెతనిచ్చావు..
మనస్సును ఆనందపరిచావు...
సమస్యను పరిష్కరించావు...
సమాధానాన్ని ముందుంచావు...
మీ అమ్మనాన్న గొప్పతనాన్ని చెప్పావు
మా అమ్మనాన్నలను ఎలా చూస్కోవాలో చెప్పావు.

అన్నదమ్ముల ఆనందాన్ని పంచుకునేవు
నీవు ఆనందించేవు...
అక్కచెల్లెళ్లు లేరని నిరాశపడావు
నీవు బాధపడ్డావు
మనువళ్లు, మనువరాళ్ల కబుర్ల కాలం
పెంచే నీకు సగం బలం
చేస్తుంటివి నీవు అరిసెలు
నింపుతుంటివి మా కడుపులు
పలకరించేవు నువ్వు నోరారా...
నను మనసారా...
పలికించావు నువ్వు కడుపారా...
పెంచావు మమ్ము...
పరులను ఆశించకుండా
చేశావు నన్ను...
ఆకాశవీనులో విహరిస్తున్న ఓ ఉదయించని సూర్యుడా
తిరిగిరాని చంద్రుడా... ఇదే నీకు నా నివాళి...

**ఎ. కీర్తన**
*BSC, BZc, IIIrd Year,*
*1058-21-445-036*

# ఓ కరోనా

నీ వల్ల,
కంచంలో కూడు కరువయ్యింది....!
బ్రతకడానికీ ఆశ దూరమైంది....
బయట తిరగాలంటే భయం
మొదలయింది....!!
పోషించె శక్తి తగ్గిపోయింది.....
ఉద్యోగాల ఉద్యోగం ఇంటికి పరిమితమైంది....
చివరికు శవాలకి సంతాపం కూడా
కరువయ్యింది....!!!
వైరస్ వైనా వణికించావు
ప్రపంచాన్ని గజగజ
మూడేండ్లు ముచ్చటగా ...

**జి. మైత్రి రెడ్డి**
BCom (CA)
III[rd] Year, 5th sem.

# అమ్మ

అమ్మ మనస్సు
వెన్నముద్ద !
జాబిలమ్మ వెలుతురంత
బిడ్డ
చదవాలని
ఎదగాలని
ఉన్నత శిఖరాలను చేరాలని
అమ్మ ఆరాటం!
అమ్మ
ఆశతీరాలని
కూతురు
కుస్తీపట్టి చదివే
చదువుల పోరాటం!!

# చదువు

చీమకు
ఎవరు నేర్పారు
కష్టపడమని!
చీమకు
ఎవరు చెప్పారు
పొదుపు చెయ్యమని!!
విద్యార్థికి
ఎవరు చెప్పాలి
ఇష్టపడి చదవమని
కష్టపడి ఎదగమని!!
నీకు నీవై ప్రయత్నించు
కష్టాన్ని ఇష్టంగా మొదలుపెట్టు
జీవితంలో నీకన్ని విజయపు మెట్లు !!

**కె.వర్షిత**
బీఎస్సీ. బీ. జెడ్. సి
*1058-21-445-005*

# స్నేహం

నీకు తెలియని నిజమొకటి
నీకై ఎదురుచూస్తుంది
అది తెలుసుకోడానికే
నీ ఈ జీవిత ప్రయాణం.

పేదరికం చూడనిది
కులం, మతం ఎరుగనిది
బంధుత్వం కన్నా బలమైనది
ఏ క్షణమైనా, ఎప్పుడైనా
నేనున్నానని చెప్పేది
స్నేహం ఒక్కటే.

**ఎం. దివ్య**

*తరగతి: బీ.కం (కంప్యూటర్స్) ఫైనల్ ఇయర్*

*రూల్ నెం. :1058-21-405-052*

# కులం కన్నా గుణం మిన్న

మనం మనం నుండి
కులం కులం అంటున్నాం
మానవత్వాన్ని మరిచి, పరువు హత్యలు చేస్తున్నాం.
కన్న పిల్లల ఇష్టం విడిచి
ఈ జీవితాన్నీ చేదిమెస్తున్నం.
పేరు, ధనం అంటు చూస్తే ఎలా.. సమాజంలో...
మనిషి మనిషిగా చూసేది ఎప్పుడు?
ఈ సమాజం మారేది ఎప్పుడు?
.... కులం, కన్న గుణం మిన్న....

**నికిత**
*తరగతి: బీ.కం. (కంప్యూటర్స్). ఫైనల్ ఇయర్.*
*రూల్.నెం. 1058-21-405-052*

# అమావాస్యలో వెన్నెల

పుస్తకాల పురుగై అక్షర జ్ఞానం పొందాలనుకుంది
కానీ పురుగులను నాశనం చేసే కీటకాలను మర్చిపోయింది
అడుగు బయట పెట్టి అందాల ప్రపంచాన్ని చూడాలనుకుంది
కానీ అడ్డుకట్ట వేసి ఆత్మీయులను మర్చిపోయింది
ఆకాశంలో పక్షిల విహరించాలనుకుంది
కానీ దారిలో అడ్డొచ్చే మేఘాలను మర్చిపోయింది
వర్షంలో పసి పాపాయిలగంతులు వేయాలనుకుంది
కానీ వర్షపు నీటితో కనిపించని గుంతలను మర్చిపోయింది
అందంగా వాకిట్లో ముగ్గులు వేయాలనుకుంది
కానీ ముగ్గులోకి దింపే మోసాలను మర్చిపోయింది
ఆడతనం పెంచే చీరను కట్టాలనుకుంది
కానీ చూస్తున్న కౌరవులను మర్చిపోయింది
చిన్ననక పెద్దనక తన చేతులతో సేవలు చేసింది
కానీ సేవ చేసిన వాళ్లే వేళ్లు చూపుతారని మర్చిపోయింది
వెన్నెలలో ఉన్న పగటినే చూస్తూ మురిసిపోయింది
కానీ దాని తర్వాత వచ్చే కారు చీకట్లను మర్చిపోయింది
సమాజాన్ని చందమామలా చూడసాగింది
కానీ చందమామలో ఉన్న మచ్చను మాత్రం మర్చిపోయింది
ఎదుటపడిన కష్టాలను ఎదుట పెట్టలేక పోతుంది

భయపడి కాదు బయటపడితే భారం తనకేనని
కడుపులో ఉన్న పసిపాప కూడా భయపడుతుంది
బయటికి రావడానికి కాదు వచ్చిన ఉండలేకపోతున్నందుకు
అందరిని గుడ్డిగా నమ్ముతుంది
చివరికి గూటిలో దీపం అవుతుంది.

**ఎర్రని కీర్తన**
BSc (Bzc),
III[rd] Year

# చరవాణి

చేతిలో ప్రపంచమా ఓ చరవాణమా,
గడియారంతో పనిచేసే యంత్రమా,
అరచేతిలో ఒదిగిపోయే అణుబాంబువా,
మనిషి బ్రతుకును దహించే అగ్నివా,
ఆలోచనా, పరిజ్ఞానమును మరిపించే మాత్రవా
పొంగిపోయి, బానిస బ్రతుకును అలవరుచుకొని
మతి లేక నీ మాయా వలలోచిక్కిన,
మానవుని పాలిట యమపాశమా!!!

**ఎర్రు స్వాతి,**
*బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్,*
*సెమిస్టర్-5*
*1058-21-405-101,*

# మోసం

కాలుష్యంతో పాటు మోసం కూడా పెరుగుతుంది
మనుషుల్లో మంచితనం తగ్గి మోసం పెరుగుతుంది
నమ్మిన వారికి నమ్మక ద్రోహం చేస్తున్నారు
అతిగా నమ్మి అనవసరంగా మోసపోకు
మోసాన్ని వీడి నమ్మకంగా బ్రతుకుతోవ చూసుకో
ఎప్పటికీ మోసం చెయ్యకు ఎప్పటికీ మోసపోకు

**- కారు పోతుల మానస**
*క్రమ సంఖ్య: 1058-21-401-030*
*బీకాం జనరల్ ఫైనల్ ఇయర్*

# చదువు

చదువుకు
లేదు కులం మతం
చదువుకు తపన ఉంటే
అడ్డురాదు పేదరికం!
చదువుకుందామనే
సంకల్పం పెరగాలి
పరిశీలన
పరిశోధన పెరగాలి
నిత్యచైతన్య
మూర్తివై మెలగాలి !!

**జి.భావన**
*బీఎస్సీ, బిజెడ్సి*
*క్రమ సంఖ్య: 1058-21-445-030*

# ఏమని రాయను

ఎటు పోతున్నది నా ఈ దేశంలో....?
మా మేడం కవిత రాయమన్నది
మమ్ముల విస్తృతంగా ఆలోచించమన్నది
కవితకి వివిధ వస్తువులు ఉన్నాయన్నది
నేను ఏమని రాయను......
ఏ వస్తువని తీసుకోను....!

నా ఈ దేశంలో తినడానికి కూడు లేదు అని రాయనా...
ఉండటానికి గూడు లేదు అని చెప్పనా ...
నా ఈ దేశంలో ఆజాది కా అమృత మహోత్సవ్ అంటున్నరు
మువ్వన్నెల జెండా గడప గడపనా ఎగరేయ్యమంటున్నరు
75 యేళ్ళ స్వతంత్రాన్ని ఇంత ఘనంగా జరుపుకుంటున్నరు...

నా ఈ దేశంలో.......
ఇంకా  కుండల పద్ధతియే నడవసాగే
నాడు అంబేడ్కర్ కుండలో చెయ్యి పెట్టే ధైర్యం
చెయ్యలేక  బతికిపోయాడు
నేడు ఇంద్ర మేఘవాల్, అంబేడ్కర్ ఇచ్చిన భరోసాతో కుండలో
చెయ్యిపెట్టి  బలైయ్యాడు...

నా ఈ దేశంలో ...
ప్రతి అమ్మకు వంటగదికి పోవాలంటే భయం
వంట చెయ్యాలన్న దిగులు కాదు...
గ్యాస్ బండ రేటు ఏ నిమిషానికి ఎంత దూసుకపోతదని....
నాన్నకు బండి తియ్యాలంటే వణుకు
యాక్సిడెంట్ అయితదని కాదు...
పెట్రోల్ గన్ను తన గొంతులోకి గుచ్చుకుంటదని...

ఇదంతా దేనికోసం
ప్రజల మేలు కొరకు ఎజెండా లేని
పార్టీ జెండాల మాటున ఉన్న
ఓటు బ్యాంకుల కోసమా......!!

నా ఈ ప్రజాస్వామ్య దేశంలో
ప్రజాస్వామ్యమే కరువైంది....
నా ఈ దేశం ఎటుపోతున్నది
యువతకి ఏ మార్గం చూపుతున్నది ...
నా ఈ దేశం ఏటుపోతున్నది...!!

**సోము కీర్తి చందన**
*బిఎ (ఇపిపి)*
*1058-21-111-044*

# నీ ప్రేమకై...

నీ కోసం ఆలోచిస్తున్న ప్రతీసారీ,
గుండె ఏదో తెలియని శూన్యం
నిన్ను తల్చుకున్నప్పుడల్లా
కంటి ముందు ఎవరో
మసకపొర కప్పినట్టూ
కనీకనపడని తెర కట్టినట్టు ఉంది.
నిన్నెదురుగా చూడాలని ఉంది.
ఎందుకో తెలీదు
నీ చిత్రం లేని జ్ఞాపకం నిండా దీర్ఘమైన వెలితి.
చిత్రకారుడైనా బావుణ్ణు!
నిన్ను మళ్ళీ అందంగా చెక్కి
మళ్ళీ మళ్ళీ చూసుకుంటూ మురిసిపోయేవాణ్ణి.
ఎంత అందంగా రాసినా
ఈ కవితలతో నిన్ను కొలవలేనూ, కలవలేనూ
కవిత్వం కంటే అందమైనదానివిగా...

**Annasaram Anusha**
*Bsc ( BZC)*
*105821445033*

# నొప్పి

నొప్పి.....
నొప్పి లేనిది ఎక్కడ.....?
తల్లి కడుపున నొప్పి లేకుండా బయట పడలేదు ఏ
ప్రాణి...
కింద పడితే నొప్పి లేకుండా లేవలేదు ఏ మనిషి....
గుండె లోతున నొప్పి లేకుండా జీవించలేదు ఏ జీవి.....
నొప్పి లేని జీవితం నీకు ఇవ్వదు ఏ తీపి....!
పండ్లున్న చెట్టుకే రాళ్లదెబ్బలన్నట్లు
నొప్పి రుచి లేనిదే నీకు రాదు సుఖ రుచి

**A. Swarna kumari**
1058-21-405-044
B. Com Computers Applications
3rd Year

# నాన్న

తన కలలను చిదిమేసి బాధ్యతల దారిలో
నడిచాడు నాన్న....
చెదిరిన తన ప్రతి కలను నాకు నిచ్చెనగా మార్చి
అందించాడు నాన్న...
తన నొప్పిని నాకు పూల పాన్పుగా
మార్చాడు నాన్న....
భారమని ఏనాడు భావించబోడు నాన్న...
భారాన్ని గారంగా మార్చి
తన కలలను నా కలలుగా చెక్కి
భవితకు బాటలు నేర్పేవాడు నాన్న.

**సిహెచ్. హరిత**
*BBA 3rd year*
*క్రమ సంఖ్య: 105821684080*
*సబ్జెక్టు: తెలుగు*

# కనురెప్పరక్షణ నే నాన్న

జీవిత పాఠాలు చెప్పే మొదటి గురువు నాన్న
క్రమశిక్షణకు మరో రూపం నాన్న
నిత్యం శ్రమించే శ్రామికుడు నాన్న
కష్టాన్ని దాచి, సుఖాన్ని పంచేవాడు నాన్న
గరళాన్ని మింగిన శివుడు దేవుడైతే
మాకోసం బాధలన్ని దిగమింగుకుంటున్న
దేవుడు మా నాన్న

**కె.మహేశ్వరి**
*BSC BZC, 3 rd year,*
*1058-21-445-010*

# ప్రపంచం

అనంతమైన విశ్వంలో
అంతులేని ప్రపంచంలో
చావు బ్రతుకులను మార్చలేని జీవితంలో
ఎందుకు ఆశకి, దురాశకి చోటు
మంచికి, మానవత్వానికి చోటిద్దాం
సమాజహితంలో చేయూతనిద్దాం

**P. Pavani**
*1058- 21-684-096, BBA final year*

# మా ఊరు

ఎల్లలు ఎన్ని దాటినా
నా మట్టి వాసనా నాకు పులకరింత
పెనవేసుకున్న ఊరి బంధం
దూరం పెరిగిన కొద్దీ పెరుగుతుంది
నా ఊరు ముందు
ప్రపంచీకరణ గడ్డి పరకంత

# హృదయం

కరుగుతున్న కొవ్వొత్తిలాంటి కాలంలో
నా మదిలో నేను కట్టుకున్న
పూల పల్లకిలో నిన్ను ఎప్పటికైనా
ఊరేగించాలని ఉన్నా
నా కాలం నా కాలంతో సాగుతునే ఉన్నా
కవితల లోయలోనుంచి
నన్ను బయటకు తీసుకురావే
నా హృదయస్పందన!

**ఎం. శ్రేష్ఠ**
*B.COM(CA), 3rd year*
*రూల్ నెంబర్ : 1058-21-405-076*

# వాన

గగనమంతా పొగ కమ్మినట్టు
నల్లని మబ్బులతో
అటూ ఇటూ కదులుతూ
వాన మబ్బులై
మెల్లమెల్లగా కరుగుతూ నీటి చుక్కలై
భూమ్యాకాశాలను కలిపే వారధై
కొండలను కడుగుతూ
చెట్లు, చేమలను నిమరుతూ
పుడమి తల్లికి పురుడుపోస్తూ
ప్రకృతిని పరవశింపచేస్తూ
కోటి జీవులకు ప్రాణం పోస్తూ
చల్లగ కురిసే వానమ్మా, వాన చినుకమ్మా ...

# అమ్మ

అమ్మ పురిటి నొప్పులు ఓర్చుకొని
పుట్టెడు శోకం దాచుకొని
ప్రాణము పోతున్న
ప్రాణం పోసేది అమ్మ!

**బి. కుమారి**
*B. Com (CA),3rd year*
*రూల్ నెంబర్ :-1058-21-405-096*

## అమ్మ గొప్పతనం

ఎన్ని తప్పులు చేసిన ఓర్చేది
ఎంత అల్లరిచేసిన భరించేది
కంటిపాపాలా చూసేది
కడుపు చించుకొని పేగుబంధాన్ని పంచేవు
ప్రాణం పోసిన తల్లి నీకు
ఏమిచ్చి ఈ జన్మ రుణం తీర్చుకోగలను అమ్మా!

**- సిరి రెడ్డి**

## అనిపిస్తుంది

చూడాలని ఉంది ఎందుకో
వీలైతే కలవాలని ఉంది
ఆగిపోని కాలాన్ని, గడిచిన గతాన్ని
స్మరించుకోవాలని ఉంది
ఆకాశం అంచుల్ని, మెరిసే చుక్కల్ని
ఏదైనా సాధించాలని ఉంది
కోల్పోయిన ఆనందాన్ని, కోరుకున్న జీవితాన్ని
అనిపిస్తుంది అన్నింటిని గెలవాలని ...

**ఎం. అనిత**
*బీకాం కంప్యూటర్స్ ఫైనల్ ఇయర్స్*
*105821405017*

# సమాజానికి ఆదర్శం నాన్న

కుటుంబమనే పొలంలో రైతు...
కునుకు లేని సైనికుడు...
ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుడు
క్షేమం కోసం ప్రార్థించే పురోహితుడు..
కలలకోసం కష్టపడే కర్షకుడు...
భవితకు బాటలువేసే నాయకుడు...
సాదాసీదాగా ఉండే సాధువు..
జీవనం కోసం నీడను ఏర్పరిచే మేస్త్రి..
మార్గాన్ని చూపే మార్గదర్శి..
కోర్కెలను తీర్చే దైవం..
పుట్టించిన సృష్టికర్త..
కోపంలో విశ్వామిత్రుడు
బోధనలో గౌతమ బుద్ధుడు..
రక్షణలో యోధుడు..
అన్నీ నాన్న.. పరిపూర్ణం నాన్న...

**కె.పల్లవి**
*రూల్‌నెం. 105821684058*
*బిబిఎ, ఫైనల్ ఇయర్*

# ఓ మనిషి...

మనిషి... ఓ మనిషి...
మనిషికి విలువ లేదాయే
మనిషంటే స్వార్ధమాయే
ప్రంపంచంలో ఏకాకివోయ్
ఈ పరుగు ప్రపంచంలో
అడ్డొచ్చే అలలను దాటి
చేరాలోయ్ తీరాన్ని
ఆకలితో అలమటించే ఆర్తనాదుల బాధ చూసి
నేను అనే స్వార్ధం వదిలెయ్..
మనం అనే భావనలోకి రావోయ్..
నవ్వుతూ నవ్విస్తూ బ్రతకోయ్..

**ఎస్.అఖిల**
*బీకాం కంప్యూటర్స్*
*5వ సెమిస్టర్*
*క్రమ సంఖ్య: 1058-21-405-005.*

# ధనమేరా అన్నింటికి మూలం

ధనమే అన్నింటికి మూలం మూలం
ధనం లేనిదే లేదు బతుకుదెరువు
నడిచేది నడిపించేది ధనమే !

అనుబంధాలకు లేదు విలువ
మనసు మమతకు లేదు చోటు
రక్తసంబంధాలకు లేదు ప్రేమ
బంధాలన్నీ ఆర్థిక బంధాలాయే
నేటి ఈ ఆధునిక లోకం !

బతకగలడు పేదవాడు
బతకగలడు మధ్యతరగతి వాడు
ధనం కాదు జీవికకు ఆలంబనం !

ఇవ్వగలదా ఆనందాన్ని ధనం
నేర్పగలదా మంచి, మర్యాదా ధనం
సంపాదించగలదా నిజమైన స్నేహాన్నీ ధనం
పొందగలదా స్వార్థరహిత ప్రేమను ధనం
సంపాదించగలదా నమ్మకాన్ని ధనం
కొనగలదా కాలాన్ని ధనం
ఆపగలదా చావును ధనం !

కావలసిందే ధనం మనిషికి
లేదు మంచి అవసరానికి
లేదు ఆనందం ధనంలో మనిషికి
ఉందిలే తృప్తిలో ఆనందం మనిషికి
తృప్తి ఉన్న దానిలో మనిషి
సాగవచ్చు సంతోషంగా !

**బి. లిఖిత**
*BA MmPsyJ*
*3 rd year 5 semester*
*1058-21-113-010*

# స్నేహం

స్నేహమంటే ఇద్దరు మనుషుల మధ్య ఏర్పడే బంధం
అది లెక్కించలేని నక్షత్రాలంతా
గొడుగులా ఉండే ఆకాశమంతా
అందుకే పొందు ఓ మంచి స్నేహితుణ్ణి
స్నేహమంటే చిగురించే పచ్చనిమొక్క...

**జె.భవాని**
*బి.ఏ-ఈ.పి.పి*
*1058-21-111-029*

# పేదరికం

పేదరికం పట్టుదలను నేర్పుతుంది
పేదరికం ఓర్పును నేర్పుతుంది
సామర్థ్యాన్ని బలపరుచుతుంది
ప్రతిభకు పరీక్ష పెడుతుంది

ఓటమిల రుచిచూపి
గెలుపుకు పునాదిగా నిలుస్తుంది
ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది
ఇంకా నలుగురికి ఆధారంగా నిలబడమంటుంది పేదరికం
ప్రపంచం పేదరికం చూడదు కానీ, స్థానం చూస్తుంది.

**V. AKSHITHA**
*Roll No - 1058-21-405-126*
*Stream- B.com (computer Applications)*

# వీధి సైనికులు

కోడికూతతో అల్లారంతో
తెలతెల వారుతుండగా
మబ్బుల్లో నుండి నిద్రమత్తుగా
నిద్రలేస్తున్న సూర్యుడి కంటే ముందే
నిద్రలేచారు వీధి సైనికులు
సంకకు సంచి వేసుకొని
వీధి సైనికులు బయలుదేరారు
పొట్ట నింపుకునే యుద్ధానికి
వీధి వీధి తిరుగుతారు..
ముక్కు భరించలేని వాసనున్నా
ప్రతి చెత్తకుప్పను పలకరిస్తారు...

ఇనుప రేకైన, ప్లాస్టిక్ డబ్బైన, షాంపు డబ్బైన
తాగుబోతు సీసైన, సెంటు సీసైన
పట్టుకొని అన్నీ సంచిలో వేస్తారు..
అన్ని వీధులు తిరుగుతారు
సంచి నిండే దాకా,
వారి కవాతు ఆగదు..
యుద్ధం ఆగదు..
ఆకలి లేదు, దూప లేదు..
పెట్టేవాళ్ళు అసలే లేరు

సూర్యుడు పోయినా
చీకట్లు కమ్మినా
సంచి నిండే దాకా
వీధి పోరాటం ఆగదు..
సంచి నిండాక కళ్ళల్లో
సంతోషపు వెలుగు దీపాలు
ఎంత అంటే !
యుద్ధం గెలిచినంత !
గెలిచిన ఆనందపు
అనుభూతి కొండంత
కడుపునిండా తిని
ఫుట్‌పాతుల పరుపులపై పడుకుని
ఆకాశపు దుప్పటి కప్పుకొని
చుక్కల టీవీని
వెన్నెలకంటే చందమామాను చూస్తూ
రోడ్లపై తిరిగే బుయ్ బుయ్‌ల చప్పుళ్లు..
హారన్ మోతల జోలపాటలతో
హాయిగా నిద్రలోకి జారుకునేటప్పుడు
తిన్నామనే ఆనందం ఒకవైపు..
రేపు ఎట్లా అనే భయం ఇంకో వైపు
రోజూ జరిగే యుద్ధమే ఇది.....
తరాలు మారినా, నుదిటి రాతలు మారని
పేద సైనికులు... మన వీధి సైనికులు...

**డి. గౌతమ్**
*BSC Bzc : 105821445027*

# కూతురు

కూతురంటే భద్రంగా చూసుకోవాల్సిన గాజు బొమ్మ కాదు.......
కష్టాలకు కన్నీలకు వీలునామా కాదు.....
దింపాల్సిన బరువు కాదు.....
కూతురంటే కల్మషం లేని ప్రేమకు చిరునామా....
కళ్యాణమవగానే ఇంటి పేరు మార్చుకు వెళ్ళిన
పరిగెత్తుకువస్తుంది పుట్టింటికి కష్టం వస్తే....
కూతురున్నా ప్రతి ఇల్లు దేవతలు కొలువున్న కోవెల .....
యువరాణి లాంటి కూతుర్ని కన్న ప్రతి తండ్రి
గర్వపడాలి మహారాజులా ...


**సూరకంటి హర్షిత**
*తరగతి:* BSC BZC
*రోల్ నెం: 105821445009*

# మేల్కొనరా
# ఓ నరుడా మేల్కొను

ఏది నీ పయనం
ఏది నీ గమనం
ఎన్నాళ్ళు ఈ ఆరాటం
ఇంకెన్నాళ్లు ఈ పోరాటం
ఎటువైపు నీ ఆలోచన గమ్యం
మేల్కొనరా ఓ నరుడా మేల్కొను
చీకటిలో పోరాడుతున్న నీవు
వెలుగు కోసం పోరాడి పోరాడి అలసిపోయావా
సూర్యుడు కోసం ఎదురుచూస్తున్న పొద్దు తిరుగుడు
పువ్వులా
వర్షం కోసం ఎదురుచూస్తున్న చకోరా పక్షిలా
ఇంకెన్నాళ్లు ఈ నిరీక్షణ పోరాటం

మేల్కొనరా ఓనరుడా మేల్కొను
ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానాలతో దూసుకుపోతుంది
నీకే గనుక ఆకలి దప్పికలు లేకపోతే
ప్రపంచంతో పాటు నువ్వు కూడా పోటీ పడుతుంటివి

సమయం కెరటం ఎవరికోసం ఎదురు చూడదు
ఇంకెన్నాళ్లు ఈ మౌన పోరాటం
మేల్కొనరా ఓనరుడా మేల్కొను.
కన్ను తెరిస్తే జననం
కన్ను మూస్తే మరణం
రెండు రెప్పల మధ్య నీ జీవిత గమనం
ఎలా ఉండాలో ఎలా బతకాలో నీ చేతుల్లోనే ఉంది
ఇంకెన్నాళ్లు ఈ అన్వేషణ పోరాటం
మేల్కొనరా ఓనరుడా మేల్కొను.

**కాకర్ల ఊర్వశి**
*గ్రూప్ : బిఎ (ఈఈపి)*
*రూల్ నెంబర్ : 105821111003*

# ప్రకృతి

సాయంకాలాన సంధ్యా సమయాన
సెలయేటి ఒడ్డున ఏకాంతంగా
ప్రకృతి అందాలను చూస్తూ
మేఘాలై తేలిపోవాలని
అలలతో ఆడుకోవాలని
తుషార నీటి బిందువులతో స్నానమాడాలని
రంగు రంగు సీతాకోకచిలుకనై
ఆకాశంలో ఎగరాలని
పారేటి సెలయేటి సరిగమలను వింటూ
కోయిల పాటతో పోటీపడాలని
చందమామ వెలుగులో
ప్రకృతిని అందంగా వివరించే
కవిత రాయాలని ...

**జి. భావన**
*బి ఏ (ఈపిపి)*
*1058-21-111-064.*

# మా అమ్మ!

అమ్మా!
ఏ జన్మలో చేసుకున్న పుణ్యమొ
నీ కడుపున జన్మనిస్తివి
వేలు పట్టి నడక నేర్పిస్తివి
జీవితమంటే ఏంటో నచ్చచెప్తివి
జీవితాంతం తోడుంటానని మాట ఇస్తివి
కల్మషం లేని ప్రేమకు చిహ్నం నువ్వేతివే
జీవితంలో ఎంతో ఆనందాన్ని పంచితివి
కానీ,
నా ఆనందానికి వీడ్కోలు అవ్వకముందే
ఆపదకు సమయం వచ్చి,
ఈ లోకాన్ని విడిచి వెళితివి అమ్మా!!
శారీరికంగా దూరమైన మానసికంగా
తోడు ఉండి నడిపిస్తుంటివి.
నువ్వు నేర్పిన జీవిత పాఠాలు,
నువ్వు నేర్పిన ధైర్యం,
నువ్వు ఇచ్చిన ప్రేరణ, నన్ను
నువ్వు లేని ఈ లోకంలో
ముందుకు నడుపుతున్నాయి అమ్మా..!

**జి. భావన**
*బి ఏ (ఈపిపి)*
*1058-21-111-064.*

# రైతే రాజు రాజే రారాజు

రైతే రాజు రైతే రాజు
రైతు లేనిది కూడు లేదు
రైతు లేనిది గుడ్డలు లేవు
అసలు రైతు లేనిది మనుగడే లేదు.
ఎండకు ఎండుతూ,
వానకు నానుతూ,
చలికి వణుకుతూ,
సమస్యలతో నలుగుతూ,
రేయి పగలనకా కష్టపడుతూ,
పరులకడుపులు నింపుతూ,
పంట పండించినా నీవు పస్తులుంటూ,
పరులకు పరమాన్నం అందిస్తూ,
కష్టపడ్డా నీవేమో నూకల గంజి తాగుతూ,
ఫలితం వచ్చినా రాకపోయినా
వస్తుందని ఆశతో జీవించే
ఈ స్వార్థ ప్రపంచంలో నీ ఒక నిస్వార్థ జీవివి
పంట పండని నాడు పురుగులమందే ఆహారం
కుటుంబం కడుపులు నింపని నాడు ఆత్మహత్య పరిష్కారం
నీ త్యాగం మరువలేనిది

ఈ రుణం తీర్చుకోలేనిది
నీవు లేని ప్రపంచం ఊహించుకోలేనిది
ఓ రైతు బిడ్డ
అన్నదాత సుఖీభవ
అన్నదాత సుఖీభవ

**జి ప్రియాంక**
*క్రమసంఖ్య: 1058-21-467-007*
గ్రూప్ : BSC (MSCs) 3 Rd year

# నవ సమాజం

ఇంకెక్కడి మంచి
చచ్చి తరాలు మారెను, యుగాలు మారెను
అయ్యో...
ఒకరి ఏడుపు చూసి నవ్వే రోజులివి
పైసా తత్వముకు లొంగిన మనుషులివి
పైషాచికత్వమ పెరిగిన మనుషులివి
మానవత్వం మరిచిన రోజులివి.

**ఎ.పల్లవి**
BBA, 3rd year
1058-21-684-117

# అమ్మ

కనులు తెరిచిన క్షణం
కనపడే రూపం అమ్మ
తన రక్తం పంచి
మనకు జన్మనిచ్చిన సృష్టికర్మ అమ్మ
తన రక్తాన్ని పాలుగా మార్చి
ప్రాణం నిలబెట్టేది అమ్మ
కాలుకు ముళ్ళు గుచ్చినా
విలవిలలాడిపోయేది అమ్మ
కంటిచూపుతో అణువణువు
అర్థం చేసుకోగలదు అమ్మ
చివరిక్షణం వరకు
క్షణక్షణం నీకై బ్రతుకుతుంది అమ్మ
ప్రేమ మూర్తి అమ్మ
అమూల్యమైనది నీ ప్రేమ
అమ్మా ! నీ ఋణం తీర్చుకోలేనిది

**జె. భవాని**
*బిఎ (ఇపిపి)*
*1058-21-111-029*

# స్వార్థం

కూటి కోసం అలమటించే
అన్నార్థులను చూసినా
చలించని మనుషుల స్వార్ధం
దాణం చేయమంటే లేదంటారు
ఫ్రీగా వస్తే కావాలంటారు
స్వార్ధం... స్వార్ధం... స్వార్ధం...

**కుందూరు లిఖిత**
*రోల్ నం:105821684068*
BBA 3rd year

# అనుభవం

మరువలేని ప్రపంచమా
ఊహించలేని ప్రపంచమా
నాగరికతలకు నెలవు సుమా
సాంకేతిక పరిజ్ఞానంలో
పరుగులు తీసే ప్రపంచమా
ఎన్నో అనుభవాల చరిత్ర
పుటల ప్రపంచమా...

**పి. సింధు**
*BSc BZC Final year*
*1058-21-489-002*

# విద్య

దాచుకోలేని తరగని ఆస్తి,
దోచుకోలేని పెరిగే ఆస్తి,
నీ తోడుగా నీడగా, జీవితానికి అండగా,
నీతో పాటు కొనీ జీవితాలకు వెలుగులు నింపేది
తరతరాలకు దారి చూపేవి
ప్రతి తరానికి పంచే సంపదే విద్య

జ్ఞానాన్ని డబ్బుతో కొనలేం
కానీ జ్ఞానం ఉంటే డబ్బును సంపాదించుకోవచ్చు.

దాచలేని ఆస్తి తగిపోతుంది ఏమో కానీ,
దోచలేని విద్య ప్రళయం సృష్టిస్తుంది.

**ఎస్. శ్రీలత**
*బీకామ్, కంప్యూటర్ ఫైనల్ ఇయర్*
*105821405112*

# మామ ఓ చందమామ

అందనంత ఎత్తులో ఉండి కూడా తొొంగి తొొంగి చూస్తుంటావు
అడుగు నేను ముందుకు వెళుతుంటే
నా వెంటనే పరుగులు తీస్తూ ఉంటావు...
బుజ్జయిని నిద్ర పుచ్చేలాలి పాట నీవు
చీకటి రాజ్యానికి రాజువి నీవు,
నల్లని మేఘానికి అంటిన తెల్లని మరక నువ్వు...
తళతళ మెరిసే తారవి నీవు...
తరతరాలను నడిపే సారధి నీవు,...
మామ వి నీవు మా చందమామవి నీవు,...
మనుషులందరూ కాంక్షించే మమకారం నీవు,...
మనుషుల చేత ప్రేమించబడే చందమామవి నీవు ...

**ఎం.శివాని**
*Bcom computers final year*
*105821405029.*

# అన్నయ్య

అమ్మానాన్నల రక్తం పంచుకు పుట్టిన
తోడబుట్టిన బంధమా
అమ్మానాన్నల ప్రేమను పంచే
అనుబంధమా
చిలిపి అల్లరుల స్నేహబంధమా
అన్నా చెల్లెల మమకారబంధమా

**యం. స్నేహ**
*BZC 3 rd year*
*క్రమ సంఖ్య: 1058-21-445-034*

# స్నేహం

క్షణాలు వేగంగా గడిచిపోతాయి
కొన్నే క్షణాలు మాత్రమే
మర్చిపోలేనన్ని మధురానుభూతులను
మిగులుస్తయి
అలాంటి సుమధుర క్షణాలు
జ్ఞాపకాలు పరిమళాలు
మన స్నేహంలో ఎన్నెన్నో...

**G. Paul Meghana**
*BSC BTZC final year*
*1058-21-489-011*

# మొదటిసారి

మొదటిసారి నేను నిన్ను చూసిన క్షణం,
రెండు మనసులను దగ్గర చేస్తుంది అని అనుకోలేదు,
మూడుముళ్లబంధానికి దారితీయాలని,
నాలుగు దిక్కుల సాక్షిగా నీతోనే ఉంటా అని,
పంచ మహా భూతాలు ఏకమైన
మనల్ని విడదీయలేవు అని ప్రమాణం చేస్తున్నా,
ఆరు సంవత్సరాలలో మనం,
ఏడడుగులు నడవాలని,
అష్టైశ్వర్యాలు తులతూగాలని కోరుకుంటున్న.

**Sai Saroja Prasanna**
*Roll no. : 105821684036*
*Group : BBA 3rd Yr*

# ప్రేమ

మాటల్లో చెప్పలేని భావం నువ్వు ...
అక్షరాల్లో రాసేకావ్యం నువ్వు ...
తాలంలో వెతికేరాగం నువ్వు ...
నా మువ్వల నుంచి వచ్చే సవ్వడి నువ్వు ...
వాతావరణంలో ఆస్వాదించే గాలివి నువ్వు ...
ఆవేశాన్ని వదిలి ఆలోచించేలా చేసే
ఆనకట్టవి నువ్వు ...
జీవితం అనే రహదారిలో రథసారథివి నువ్వు ...
అన్నిటికీ మించిన వైభవం నువ్వు ...
చెప్తూ వెళ్తున్న ఆగని సముద్రం నువ్వు ...
నిర్జీవంగా ఉన్న నన్ను సజీవం చేసి
నన్ను ఏలుతున్న రారాజువి నువ్వు ...

**A.Harshitha**
*Roll no: 105821684072*
*Group : BBA 3rd Yr*

# రైతు కష్టం

రైతు బిడ్డగా చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించకు
ఎందుకంటే నీ తండ్రిని మించినవాడు
ఈ ప్రపంచంలోనే లేదు...
కాలం కలిసి రాకున్నా నష్టం నిలువునా ముంచేసిన,
తన కృషిని వీడకుండా మన కడుపు నింపేవాడు రైతు ఒక్కడే...
నాగలి వేసి నేలను చీల్చి
హొరాలను చెక్కి, గొర్రుకు ఎడ్లను కట్టి
పారే ఏరును మలిపి, ఎరువులు చల్లి
విత్తనం మేసి, దానికి ప్రాణం పోసి
మొలకెత్తిన మొక్కను చూసి ఎదలో మురిసి నారుని మోసి,
నాటు వేసి
పొలమే పూజలు లేని దేవస్థానమై
పచ్చని పంట పరమాత్మ అని
తనకున్న ఇష్టాలను విడిచి
కష్టం నష్టం ఎదలో మోసి
పేరు ప్రేమను ధారగా పోసి
ఎండకు ఎండి, వానకు నాని
కడుపు మంటకు
తను కొంచెం తిని, మన కంచం నింపి

బురదలో ఉన్న రాళ్లు రప్పలు
ముళ్ళు, కప్పలు, పాముల పురుగుల మధ్య
ముందడుగువేస్తూ మందికి అన్నం పెట్టే
రైతుకు మించిన కష్టం ఏదోయ్?
అతనికి మించిన దేవుడు ఎవడోయ్?

- **బెజవాడ స్వాతి**
*B.Com, CA*

# జీవిత పయనం

జీవితం...
బ్రతకమని కోటి కలలను ఇచ్చి,
తీరని ఎన్నో ఆశలను చూపి,
కలల ప్రపంచంలోకి తీసుకెళ్ళి,
బాధ్యతల మధ్య నలిపేసి,
కలలను చిదిమేసింది జీవితం
అయినా ఇదో అనుభవం
కలలను చేరే గమ్యం వెతికి
గుండె ధైర్యంతో ముందుకు నడిచి
సాగిస్తాను జీవిత పయనం
సాధిస్తాను కోటి కలలను...

**G.Neeraja**
*BBA 3 rd year*
*Roll.no. 105821684063*

# నాన్న

నాన్న
20 ఏళ్ల తర్వాత........
నేను మా ఊరు ఎలా ఉందో!
చూద్దాం అని వచ్చా.
వచ్చి రాగానే కళ్ళ ఎదుట నిలిచే నిలువెత్తు నమ్మకం నాన్న .
ఎవరు ఐనా మీ నాన్న నీకు ఏమిచ్చారని అడిగితే ?
ఎన్నో వేల కోట్ల ఆస్తులతో కూడా పోల్చలేనంత ప్రేమను పంచారని గర్వంగా చెప్పుకుంట.
నీ మనసును ఎంత భాద పెట్టినా, హస్యాస్పదంగా, వ్యంగ్యంగా మాట్లాడిన అవి పట్టించుకోకుండ నా మనసు నొచ్చుకోకుండా ప్రేమగా మెలిగే నేస్తం నాన్న.
నేనెరిగిన తొలి స్నేహం నాన్న.
ఇలాంటి నాన్న
దైవం కన్న మిన్న.

# రైతు

రచయిత ఆలోచిస్తాడు, కవి రాస్తాడు,
హస్తకళాకారుడు అద్భుతాలను చెక్కుతాడు
వైద్యుడు వైద్యం చేస్తాడు,
కానీ ఈ కాలచక్రం అంతా
అందరికి అన్నంపెట్టి నడిపించేది రైతన్నా !
అహర్నిశలు కష్టపడేది రైతన్నా
విరామమెరుగక శ్రమించేది రైతాన్నా
మానవాళికి మహత్తర శక్తి రైతన్నా

**పంచరత్నాల అభిజ్ఞ**
*బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్*
*మూడవ సంవత్సరం*
*క్రమసంఖ్య : 1058-21-405-031*

# ఫోను

ఫోను..... ఏమి ఫోను.....?
మనుజులను పాడు చేసే ఫోను
ఎందుకో? ఎంతకో కొని.. ఇది ఎట్లా చెపితే అట్లా విని
ఎన్నో పొందుతున్నా కానీ
మనిషిని మానవత్వానికి దూరం చేస్తుంది, ఈ ఫోను....
ఏమి ఈ ఫోను ఎందుకు ఈ ఫోను
పోను పోను మనిషిని ఏం చేస్తుందో తెలియడం లేదు
జాగ్రత్తపడండి పోను పోను........!

# నగరం (హైదరాబాద్)

దేవుడు ఇచ్చిన గొప్ప వరం....
ఈ హైదరాబాద్ మహా నగరం
ఈ నగరంలో చాలా వింతలు...
ఎన్నో అద్భుతాలు...

రకరకాల మనుషులు రంగుల బతుకులు
కానీ ఎప్పటికీ మారని కొన్ని జీవితాలు.....

**ఏ. వాసవి**
BSc (MSCs), III[rd] Year,
*క్రమ సంఖ్య : 1058-21-467-067*

# జీవితం

కోరుకున్నది రాదు
అనుకున్నది జరగదు
వచ్చింది ఉండదు
ఉన్నది నచ్చదు
ఇదే మన జీవితం
దేని కోసం పుట్టామని
ఆలోచించుకొనే లోపు
ఎందుకు పుట్టమా అనే ప్రశ్న వెంటాడుతోంది
ఆ ప్రశ్నకు బదులిచ్చేదే జీవితం
సాధించేది.. సాయం చేసేది జీవితం.

**యం.లోకేశ్వరి**
*BA EPP*
*1058-21-111-046*

# నాన్న ప్రేమ

ఆడపిల్ల అంటే
మహాలక్ష్మి అని మురిసిపోతూ
ఆంక్షలేని విధించక
ఆత్మ విశ్వాసం నింపుతూ
అడుగడుగునా
ధైర్యాన్ని నూరిపోసిన
ఉన్నత వ్యక్తిత్వం నీది
గురువుగా బోధన చేస్తూ
తండ్రిగా బాధ్యతల భారాన్ని మోస్తూ
క్రమశిక్షణతో పెంచిన సంస్కారం మీది
మా గెలుపును సంతోషంగా
పదుగురితో పంచుకుంటూ
మా ఓటమిలో వెన్నంటి ఉండి
నేనున్నాని భరోసానిస్తూ
మా కండ్లలో కాంతి చూడాలనే
మీ ఆరాటం ఎప్పటికీ మర్చిపోలేను నాన్న !

**ఎస్.సుష్మ**
*బిఏ–ఈ.పి.పి*
*1058-21-111-056*

# పల్లెటూరి గొప్పతనం

పచ్చదనానికి మారు పేరు మా పల్లెటూరు
పొద్దుపొడుస్తున్న వేళ గుడిలో సుప్రభాతం
ప్రజలు లేచే వేళ కోడిపుంజుల కొక్కురోకో కూతలు
పక్షుల కిలకిల రాగాలు, ఇంట్లో చీపురు సవ్వడులు
గిన్నెల సంగీతాలు, అమ్మ అరుపులు,
పిల్లల ఆటలు, పక్కింటి పిలుపులు
మా పల్లెటూరు
సౌందర్యం, సంతోషం కలగలసిందే మా పల్లెటూరు
కల్మషం లేని మనుషులు, కంటి పాపలా చూపే అమ్మమ్మ, తాతయ్యలు,
కష్టమొస్తే తోడుండే ప్రజలు
తెల్లవారకముందే పొలాలకు దారి కట్టిన రైతులు
మంచి మాటలతో పలకరించే బంధువులు
పండుగల వేళలో ఆడపిల్లల సంబరాలు
ఒకరి కష్టాన్ని మా కష్టం అని చూపించే మా పల్లె
ఎత్తైన కొండలు, లోతైన లోయలు, పారే ఆ జలపాతాలు
పొలాల గట్టున జానపదాలు
పెద్దమ్మ చిన్నమ్మ, బాబాయ్, పిన్ని అనే ఆప్యాయతలు

ఎర్రటి ఎండలో కూడా కష్టించే మా పల్లె రైతన్నలు
పల్లెటూరు వాతావరణం దేవుడు మాకిచ్చిన ఓ గొప్ప వరం.
మా పల్లెటూరు అంటే అనందం ....ఆనందం అంటే మా పల్లెటూరు...
"ఉన్న ఊరు కన్నతల్లితో సమానం"

**టి. స్వాతి**
BZC 3rd year
*క్రమ సంఖ్య - 1058-21-445-025*

# అమ్మ

అమితామైన ప్రేమ అమ్మ...
అంతులేని అనురాగం అమ్మ...
అలుపెరగని ఓర్పు అమ్మ...
అద్భుతమైన స్నేహం అమ్మ...
అపురూపమైన కావ్యం అమ్మ...
అరుదైన రూపం రూపం అమ్మ...

**పి. మణిచందన**
*రూల్ నెం. :1058-21-405-117*
*గ్రూప్ :బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్*

# ఈశ్వరా...

ఎందుకు, నా కెందుకు ఈ పరీక్ష....
ఎందుకు, నాకెందుకు ఈ శిక్ష...
కానరావు ఎందుకు నా రోదన...
వినరావు ఎందుకు నా వేదన...
దిక్కు నీవని మొక్కినాను ఓ నీలకంఠ...
జాలి చూపరావ ఓ రుద్రదేవ...!

ప్రేమ..!
రెండు ఆత్మలను ఒకటి గా కలిపి ఉంచేదే ప్రేమ...
దూరం ఎంత ఉన్నా సరే,
కలహాలు ఎన్ని ఉన్నా సరే,
కలిసి ఉండాలి అనే కోరిక ప్రేమ...
కానీ ఆ ప్రేమ ఒకవైపు అయితే,
ఆ ప్రేమ ఒకరిదే అయితే,
అప్పుడు ఆ గుండె పడే వేదన వర్ణించలేనిది....!

**M.Shivani**
*BBA 3 rd year*
*Roll.no. 105821684064*

# రైతు

హలం పట్టిన రైతు
కలం పట్టి
కవిగా మారి
ధరలు లేవని
అప్పులు తీరలేదని
విధిరాత మారలేదని
ఆత్మహత్యాలు చేసుకున్న
రైతు కుటుంబాలకు
దిక్కు ఎవరని?
ప్రభుత్వాలను ప్రశ్నించండి?

**G. Praneetha**
*Bsc Bzc*

# విద్య

ఆశలు వెలిగించే దీపం విద్య
జీవనాధారం
విద్య లేని బతుకు నిరాధారం
విజ్ఞానాన్ని పెంచేది విద్య
ఎన్నటికీ తరగనిది విద్య
ఎవరూ దోచనిది విద్య
భావితరాలకు బతుకుబాట విద్య

**తాటి సుప్రజా**
*రోల్ నెంబర్ :1058-21-401-17*
*బీకాం జనరల్ ఫైనల్ ఇయర్*

# తల్లిదండ్రులు

నీ గురించి తపనపడేది అమ్మ
నీ ఆశలే తన ఆయువుగా
నీకు తప్పటడుగులు నేర్పేది నాన్న
కానీ ఈ రోజుల్లో అమ్మానాన్నలను
వృద్ధాశ్రమాల పాల్జేస్తున్నారు
జీవం పోసేది అమ్మ
గమ్యం చూపేది నాన్న
అలాంటి అమ్మానాన్నల పెంపకాన్ని
ప్రశ్నించే దుస్థితి తీసుకురాకుడదు మిత్రమా!

ఎం.ఉపేక్ష
*BSc (BZc), III$^{rd}$ Year*

# అమ్మ

అమ్మ అంటే వికసించిన పువ్వు లాంటిది
అమ్మ పెట్టిన అన్నం అమృతం లాంటిది
అమ్మ పోసిన నీళ్లు తీర్థం లాంటిది
అమ్మ చేసిన పని అవసరం బట్టి ఉంటుంది
సృష్టిలో అన్నిటికన్నా అమ్మ మాట మిన్న
సృష్టిలో ఏదైనా మారవచ్చు కానీ
అమ్మ మాటలు జ్ఞాపకాలు మరవకు.

**E.Kalpana**
*Bsc(Mscs) 3rd yr*
*105821467051*

# మా ఊరు

అనగనగా మా ఊరు
అనుబంధాలకు పేరు
కొక్కొరుకు కోడి కూతలు
కూతలకు నిద్రలు లేచే పల్లె ప్రజలు
కల్లాపి చల్లిన వాకిళ్లు
వాకిళ్ళ ముంగిట ముగ్గులు
కళకళలాడే వాడ జనులు
కల్మషం లేని మనసులు
పచ్చదనంలో పంట పొలాలు
గల గల లాడే ఏరులు
ఎడ్ల గంటల శబ్దాలు
చిందులు వేసే లేగ దూడలు
తరగని అనురాగాలు
మమతల లోగిళ్లు
అత్తా మామ అక్కా అన్నా అనుబంధాలకు
మాఊరు పెట్టింది పేరు.

**K.Sumalatha**
BSC(MSCs) 3 year
105821467011

# ఓ చిన్నది

ఓ చిన్న మాట మనస్సును గాయపరుస్తుంది.
అదే చిన్న మాట మనస్సును అనందపరుస్తుంది.

ఓ చిన్న అబద్ధం స్నేహాన్ని దూరం చేస్తుంది.
అదే చిన్న అబద్ధం స్నేహాన్ని నిలబెడుతుంది.

ఓ చిన్న అపార్థం అనుబంధాలను కుల్చేస్తుంది.

ఓ చిన్న క్షణం బంధాలను తెంచేస్తుంది.
అదే చిన్న క్షణం బంధాలను బలపరుస్తుంది.

ఓ చిన్న అవకాశం లక్ష్యాలను తుంచేస్తుంది.
అదే చిన్న అవకాశం లక్ష్యాలను దగ్గర చేస్తుంది.
ఓ చిన్న నిర్లక్ష్యం మనిషినే చంపేస్తుంది.

**కలేకర్ అఖిల**

*గ్రూప్: BSc MSCs final year*
*క్రమ సంఖ్య: 105821467035*

# అమ్మ

అమ్మ తొమ్మిది నెలలు మోసి
ఓ బిడ్డకు జన్మనిస్తుంది.
కనేటప్పుడు బాధను భరించేది అమ్మ
స్వార్థం లేనిది అమ్మ
త్యాగం అమ్మ
భారం అనుకోనిది అమ్మ
కష్టం అనుకోనిది అమ్మ
తన పిల్లల సంతోషమే
తన సంతోషమని అనుకునేది అమ్మ
అమ్మ తిన్నా తినకపోయినా
తన పిల్లల కోసం దాచి పెడుతుంది.
అమ్మలందరూ గొప్పవాళ్లు.

# సైనికులు

సైనికులు దేశం కోసం ఎన్నో
త్యాగాలు చేస్తారు.
వాళ్ళ ఇంట్లో వాళ్లని స్నేహితులని

వదిలిపెట్టి దేశాన్ని కాపాడుతారు.
వాళ్ల జీవితాన్ని రిస్క్ లో పెట్టి కాపాడుతారు

శత్రువులు వాళ్లదాకా వచ్చినప్పుడు
వాళ్ల జీవితాన్ని త్యాగం చేస్తారు.
సైనికులు ఎప్పుడూ శాంతినే
కోరుకుంటారు. వాళ్ల ప్రాణాలను
దేశం కోసం అర్పిస్తారు.
అసలు వాళ్లు గొప్ప వాళ్ళు.
అసలు వాళ్లకు నా సెల్యూట్.

# స్నేహితుడు

కుల మత భేదాలు లేనిది స్నేహం
మన కష్టసుఖాలను పంచుకుంటాడు స్నేహితుడు
ఎప్పుడు తోడుగా మనతో ఉంటాడు స్నేహితుడు
ఏ కష్టం వచ్చినా నేనున్నానని
ధైర్యం నింపేవాడు స్నేహితుడు
అలాంటి నిజమైన స్నేహాన్ని
కోరుకుందాం.. గౌరవిద్దాం...

# గురువు

గురువులు మనకి జ్ఞానాన్ని పెంచుతారు.
గురువులకు ఎలాంటి స్వార్థం ఉండదు.
పిల్లలు ఎదగాలని అనుకుంటారు గురువులు.
గురువులు పిల్లలకు ఓ దారి చూపిస్తారు.

గురువులు కొట్టినా తిట్టినా అది మన
మంచికే మన ఫ్యూచర్ బాబు కోసం.
గురువులను ఎప్పుడు గౌరవించాలి.
గురువు అవ్వటం చాలా గొప్ప అదృష్టం.

# డాక్టర్

డాక్టర్స్ అందరూ కోవిడ్ టైంలో
వాళ్ళ స్నేహితులని ఇంట్లో వాళ్ళని
వదిలిపెట్టి దేశాన్ని కాపాడారు
ఇంటికి వెళ్లకుండా హాస్పిటల్లో ఉంటూ
ప్రజలను కాపాడారు.
కోవిడ్ టైంలో వాళ్ల జీవితాన్ని
రిస్క్‌లో పెట్టి ప్రజలకు ట్రీట్మెంట్ చేశారు.
డాక్టర్స్ చేయని త్యాగాలు లేవు
కోవిడ్ టైంలో. డాక్టర్స్ దేవుడితో సమానం.
అసలు వాళ్లు గొప్పవాళ్లు. వాళ్లకు
సెల్యూట్ చేయాలి.

**ఎన్. ప్రవళిక**
*బీకాం జనరల్ 5 సెమిస్టర్.*
*క్రమ సంఖ్య :1058-21-401-023*

# ఊరు నీరు

పచ్చని రంగుతో కనిపించే ఒక ఊరు
ఊరు చివరన ఒక చెరువు
ఆ చెరువులో లేదు నీరు
నీరు కోసం చూశాను గ్రామ ప్రజలు
ఊరంతా కలిసి చేసిరి కప్పల పెళ్లిళ్లు
అయినామేఘనాథుడు కురిపించలేదు
చినుకుజల్లులు
చేసేది లేక ఊరు విడిచిరి గ్రామప్రజలు

# చదువు - చెరువు

పలు పలు అక్షరముల కలయిక పదము
అక్షరములు లేని పదము ఉండునా
పదము లేని చదువు ఉండునా
చదువు లేని నరుడుకిజ్ఞానం ఉండునా
చిరు చిరు చినుకులు కలయిక చెరువు
చినుకు లేని చెరువు ఎలా?
చెరువు లేని నీరు ఎలా?
నీరు లేని ఊరు ఏల?
ఊరు లేని మానవాళి ఏలా?
చిరు చిరు చినుకుల కలయిక చెరువు...

# అబద్ధపు అలలు

అబద్ధం అలల వంటిది
సముద్రంలోని అలలు
ఎగిసిపడుతూ ఒడ్డును తాకుతాయి
నేటి సమాజంలో అబద్ధం కూడా
అలల మాదిరి ఎగిసిపడుతుంది
అలలు ఒడ్డు నుండి సముద్రంలోకి
వెళ్తూ తనతో పాటు ఆ ఒడ్డున ఉన్న
మట్టినికూడాతమతోపాటు సముద్రంలోకి
లాక్కెలతాయి
జీవితంలోని అబద్ధం కూడామన జీవితంలోని
ఆనందాన్ని
తీసుకెళ్ళిపోతుంది.
అందుకే అబద్ధపుమాటలను, సముద్రములోని
అలలను నమ్మరాదు

**కె. రాజేశ్వరి**
*B. Com (CA), 3 year*
*1058-21-405-109*

# ప్రేమకు మరో పేరు నాన్న...

గుడిలేని దైవం
కల్మషంలేని ప్రేమ
అమృతం కన్నా తీయనైనా పలుకు
ఓర్పుకు మరు పేరు
మార్పుకు మార్గదర్శి
నీతికి నిదర్శనం

మన ప్రగతికి సోపానం..
కోపంగా ఉంటే ప్రేమలేదనుకున్న
మౌనంగా ఉంటే మాట్లాడడం ఇష్టం లేదనుకున్న
ఆజ్ఞలు వేస్తుంటే ఇదేంటని బాధపడ్డ
కానీ తర్వాతే తెలిసింది..
నీ కోపం వెనుక దాగి ఉన్న ప్రేమ
నాలో జీవన్ని నింపుతూ
నన్ను అల్లారుముద్దుగా పెంచుతూ
నాలోని లోపాలను సరిచేస్తూ
నన్ను నీ గుండెల పైన మోస్తూ
నా భవిష్యత్తుకు పునాదులు వేస్తూ
నా గమ్యాన్ని నాకు చూపిస్తూ

నా గెలుపును పదిమందికి ఆనందగా చెప్పుకుంటూ
నేను ఓడినప్పుడు నా భుజాల పై తట్టి గెలుస్తావులే
అని దగ్గరకు హత్తుకుంటూ
నన్ను నన్నుగా ప్రేమిస్తూ
నా కోసం కొవ్వొత్తిలా కరిగిపోతూ
వెలుగులు పచ్చిన త్యాగమూర్తివి.

# చెట్టే.. దేశ ప్రగతికి మెట్టు

అదిగదిగో పచ్చ పచ్చని చెట్టు
నీవు పుట్టాక శ్వాసకు అదే తొలి మెట్టు.
శ్వాసించకుంటే బ్రతకలేవు నీవు
అమ్మ మీద ఒట్టు
నువ్వు చెట్టుకి ఋణపడి ఉన్నావు
అన్నం పెట్టేది చెట్టు
గాలిని నీడను ఇచ్చేది చెట్టు
నరికివేయొద్దు మనం చెట్లను
శ్రీకారం చుట్టు పెంచడానికి చెట్లు
నీవే ఈ ప్రపంచ హరితహారానికి నాంది పలుకు.

**ఎస్ భారతి,**
*బీకాం కంప్యూటర్*
*అప్లికేషన్ థర్డ్ ఇయర్ ఫిఫ్త్ సెమిస్టర్.*
*క్రమ సంఖ్య :105821405008*

# స్నేహబంధం

రక్తబంధం లేనిది స్నేహబంధం
కులమతాలు లేని స్నేహ బంధం.
కష్టసుఖాల్లో భరోసా ఇచ్చేది స్నేహం.
పాల కన్నా, తేనె కన్నా మధురమైనది స్నేహబంధం.
కల్మషం లేనిది స్నేహబంధం.
కమ్మనైన అమ్మ ప్రేమ వంటిది స్నేహబంధం.
మధురమైనది స్నేహ బంధం.
బంధుత్వం కంటే గొప్పది స్నేహబంధం.
వజ్రం కన్నా విలువైనది స్నేహబంధం.
ప్రపంచంలోని అద్భుతాలు 7 అయితే ఎనిమిది అద్భుతమే స్నేహబంధం.

**కోస్లి నిహారిక**
*బీకాం జనరల్ ఫైనల్ ఇయర్*
*5వ సెమిస్టర్*
*క్రమ సంఖ్య: 1058-21-401-056*

# మార్పు

రేపటి లోకం మాదే
రేపటి లోకం మా పిల్లలదే
హింస, ఉగ్రవాదాలు తరిమేస్తాం
ప్రపంచాన్ని సమ సమాజంగా మారుస్తాం
మేమే కొత్త కలలకు ఆకారం
రేపటి ఆశలకు దీపాలం.

**బి. శ్రీలేఖ**
*బిఎస్సి బయోటెక్నాలజీ,, 3వ సంవత్సరం*
*1058-21-489-024*

# మామ ఓ చందమామ

అందని దూరాన
అందరికీ దూరం ఉంటూ
అందరి మనసులో ఉంటూ
అందరికీ మామ ఓ చందమామ.
నిశీధిని తొలగిస్తూ తెల్లని జాబిలివై
చల్లంగా చూస్తావు
మామా ఓ చందమామా..

**ఎస్.శివాని**
*బిఎస్సి, ఎంఎస్సిఎస్, 3వ సంవత్సరం*
*1051-21-467-049*

# నాన్నకు ప్రేమతో వ్రాయునది

నాన్నకు ప్రేమతో వ్రాయునది
నీ ప్రేమ ఒక అందమైన అనుభూతి నాన్న
నేనే నీ ప్రపంచం అనుకున్నవ్ నాన్న
నా పై ఎన్నలేని ప్రేమ చూపించావ్ నాన్న
నేనే నీ పంచప్రాణాలుగా భావించవు నాన్న
ఎంత కష్టంలోనైన నా చేయి విడువలేదు నాన్న
మరి నీ చావుకి చెప్పలేదా నాన్న?
నా బిడ్డ నాకోసం ఎదురుచూస్తుంది అని.
నువ్వులేని జీవితం నాకు నరకంగా మారింది నాన్న
నువ్వు వెళ్ళేటపుడు నేను గుర్తురాలేద నాన్న
నా మనసులోని మాటలు, భావాలు చెప్పుకోవడానికి
ఎవ్వరు లేరు నాన్న
కానీ నువ్వు నాతో గడిపిన క్షణాలు నాకు
మధుర జ్ఞాపకాలు నాన్న
ఎక్కడ వున్నా నన్ను చూస్తావు అనుకుంటున్న
నాన్న.

**ఇరిగ శ్రావణి**
*బీఎస్సీ. Bzc-3year*
*105821445044*

# అమ్మ

చిరునవ్వుతో పలకరించింది
ప్రేమగా దరికి చేర్చుకుంది
తన మాటలతో నన్ను మార్చింది
నా అనే పదానికి తను అర్థం చూపింది...
ఎందుకిలా! అని అడిగితే
నాకు జన్మనిచ్చి ఈ జన్మకు నేనే కావాలని కోరింది
ఒంటరిగా అడుగు వేస్తుంటే నాకు ధైర్యం చెప్పి
తోడుగా నిలిచింది
ఎవరా! అని చూస్తే
తానే నాకు జన్మనిచ్చిన తల్లి...

**G.BHAVANA**
B.Com [CA], SEM-5
Roll no:105821405028

# పాదరక్షలు

పుట్టినప్పుడు నాన్న గుండె రక్షణ కవచము అయితే
ఊహ తెలిసాక అమ్మా నాన్న వలె నా బుడి బుడి అడుగులను మోసావు
తెలియక విసిరి కొడితే నా కాళ్లను అక్కున చేర్చుకునే అమ్మవైతావు..
నాన్న వలే రక్షణ భటుడివి అయితావు...
జీవితంలో కష్టాసుఖాలలో సుఖం వలె
రోడ్డుపై వచ్చే రాళ్ల నుంచి రక్షణవై సుఖపెట్టుతావు
జీవితం మొత్తం నా నీడవై నన్ను నడిపిస్తావు
కాటికి పోయేదాకా నాకూ తోడు ఉంటావు
అమ్మ ఒడివలే నా పాదాలను లాలిస్తావు
వడి వడిగా నన్ను నడిపిస్తావు
శిఖరంలా నన్ను నిలపెడతావు
గుర్తించలేని ధీనురాలి వలే ఉంటావు.

**జి. ఇక్షిత**
*BSc BZC* ఫైనల్ ఇయర్

# ఇంటర్నెట్ అంతర్జాలం

ఓ యువత, ముందుకు సాగు సాఫీగా
ఇంటర్నెట్ అంతర్జాలంలో
కోడిపిల్లై చిక్కి కొట్టుకుంటున్నావు
ఎంతకావాలో అంతే వాడు
శాస్త్ర సాంకేతికతలో కొత్తబాటలు వేయి
ఓ యువతా!
నువ్వు మరోయువతకు
కావాలి మంచి మార్గదర్శిగా

**కొండవోయిన మానస**
*బీఎస్సీ బయోటెక్నాజీ*
*3వ సంవత్సరం*
*1058-21-489-037*

## చదువు

చదువే రా నీ స్నేహం
చదువే రా నీ బంధం,
చదువే రా నీ గమనం
చదువే రా నీ సమరం,
చదువే రా నీ ఆయుధం
చదువే రా నీ విజయం,
చదువే రా నీ లక్ష్యం
చదువే రా నీ గమ్యం.

## రైతు

రైతన్నా నువ్వే మా ప్రాణం అన్నా!!
నువ్వు లేనిదే ఈ లోకం శూన్యం అన్నా!!
రాత్రనకా పగలనకా
కష్టించి నడుమొంచి,
కూడు లేక గూడు లేక
పంటలను పండించితివన్నా,
లోకజ్ఞాన పండితుడువై
దేశాన్ని ఏలితివన్నా.

**కె. మమత**
*బీకాం జనరల్ మూడవ సంవత్సరం*
*క్రమ సంఖ్య: 1058-21-401-006*

# బాల్యం

మనిషి జీవితంలో మధురమైనది బాల్యం
అమ్మ నాన్న ప్రేమకు అంతులేనిది బాల్యం
స్వచ్ఛమైన చిరునవ్వులతో నిండి ఉండేది బాల్యం
అమాయకత్వంతో వచ్చే కన్నీరు బాల్యం
కల్మషం లేని మనసుకు అర్థం బాల్యం
బుడి బుడి అడుగులతో తల్లిదండ్రులని సంతోషపెట్టింది బాల్యం
అక్కలతో అన్నలతో అల్లరి చేసేది బాల్యం
ఆట పాట లతో గడిపిన కాలం బాల్యం
మన ఎదుగుదలకి మూల్యం బాల్యం
మనిషి ఎంత ఎదిగినా... ఎన్ని కష్టాలలో ఉన్నా...
అతని పెదవి పైన చిరునవ్వు తెచ్చేది బాల్యం.

**J. Sunaina Radha Pranathi**
BA-EPPSY 1058-21-351-003

## ఒక్క మొక్కైనా పెంచరా

కడుపు నింపే కూడు నేనే
నీడనిచ్చే గూడు నేనే
నువ్వు కట్టే బట్ట నేనే
ఆయువు నేనే
ప్రాణవాయువు నేనే
కాడే నేనే పాడే నేనే
నిన్ను కాల్చే కట్టె నేనే
నేను తరువుని
నీ బ్రతుకు తెరువుని
కన్ను విప్పి చూడరా
ఒక్క మొక్కైనా పెంచరా

## అమ్మ ప్రేమ

పేగుబంధం అమ్మ
మనల్ని లాలించేది అమ్మ
జోకొట్టేది అమ్మ
గోరుముద్దలు పెట్టేది అమ్మ
మనకి ఆకారం ఇచ్చేది అమ్మ
సంస్కారాన్ని నేర్పేది అమ్మ

కష్టం కలిగితే వెన్నుతట్టేది అమ్మ
దెబ్బతగిలితే మనం అరిచేది అమ్మ
లక్ష్యాన్ని ఇచ్చేది అమ్మ
గొప్పవాడైతే ఆనందపడేది అమ్మ
అలాంటి అమ్మను మరువకు నీవు
మరువకురా ఓ బిడ్డ

## మన ఊరు

నేను పుట్టిన మా ఊరు
అదే నా పాలిట హరివిల్లు
ప్రకృతి రమణీయతకు పుట్టినిల్లు
పల్లె జీవితం ఆరోగ్యానికి శుభప్రదం
నా పల్లెల్లో అందమైన చెరువు
చెరువులోని నీరు పంటలకు ప్రాణాధారం
నిర్మలమైన జలం అదే మాకు బలం
చెరువుల అలుగులు చేపల ఆటలు
పిల్లల ఈతలు బట్టల మోతలు
చుట్టూ పైరులు చల్లని గాలులు
తాటివనాలు కల్లుకుండలు
పిచ్చుక గూళ్లు పక్షుల అరుపులు
ఎన్నో ఎన్నెన్నో మా ఊరి అందాలు.

- పి. నక్షత్ర

# వందనం

కన్నవారి పాదాలకు వందనం
వారి మోముపై చెరగని చిరునవ్వులం
గలగలపారే– సెలయేటి సవ్వడులు
మీ ఊపిరి మాకు పోసి
మా ఉనికికి జీవం పోసి
కంటికి రెప్పగ పెంచి
కర్పూరంలా కరిగి
కరుణించారు మమ్మ....

అమ్మ, నాన్న మీకు కోటిదండాలు
తీర్చుకోరానిది మీ రుణం
జననీ జనక వందనం
మీకు మరోసారి అభినందనం
పాదాభివందనం !!

**సుద్దాల ప్రజ్ఞ శ్రీ**
*బిఎ–ఈ పి పి*
*మూడవ సంవత్సరం, సెమిస్టర్ 5*
*1058-21-111-071*

# విద్య

విద్యతో వినయం వస్తుంది
వినయంతో విజయం వస్తుంది
విజయంతో విలువ వస్తుంది
విలువతో సంతోషం వస్తుంది
సంతోషంతో ఆయుషు పెరుగుతుంది
విద్య నేర్పిన విలువలు మరువకుండిన చాలు
ఫలించిన విద్యను పాటించిననాడే
నీవు నేర్పిన విద్య పలువురికి మేలు

**కొలను సుప్రజ**
*బిఏ ఈపి పి మూడవ సంవత్సరం*
*క్రమ సంఖ్య :1058-21-111-037*

# స్నేహం

మాటల్లో వర్ణించలేని తీయని అనుబంధం
చేతల్లో చూపించలేని ఆప్యాయత
పంచిన కొలది తరగని బంధం
తెంచిన యెడల తిరిగిరాని బంధం
గెలుపులో సంతోషం ఇస్తుంది
ఓటమిలో  ఓదార్పునిస్తుంది
తేనె కన్నా తీయని బంధం
అదే మన స్నేహబంధం


**దుర్గం వెన్నెల**
*1058-21-405-072*
*బి.కం కంప్యూటర్ అప్లికేషన్స్ ఫైనల్ ఇయర్*

# నాన్న

ప్రశంసల కోసం చూడనివాడు నాన్న
ప్రగల్భాలు పలకనివాడు
ప్రేమించే వారి కోసం పనిచేసేవాడు నాన్న
నాన్న కలలు చాలా అరుదు
కష్టాలు కూడా చెప్పుకోనివాడు నాన్న
కష్టం వస్తే పట్టుకొనే దృఢమైన చేయి నాన్న
నిజమైన స్నేహితుడు నాన్న
ఏ సమయంలోనైనా మనతో ఉండేది నాన్న
గొప్ప వరం నాన్న.

**బి. వినీలాక్షి**

# నీకు - నువ్వు

రాముడు అంతటి వాడిని రావణాసురుడు నచ్చలేదు
కృష్ణుడు అంతటి వాడిని కంసుడు మెచ్చలేదు
కాబట్టి నేస్తమా నువ్వు ప్రతి ఒక్కరికి నచ్చాల్సిన అవసరం లేదు
ఎవరో ఒకరు నిన్ను మెచ్చాల్సిన పని లేదు
మనకి నచ్చినట్టు మనం ఉంటే చాలు.

**జి. ప్రభ**
*బికాం కంప్యూటర్స్*
1058-21-405-025
3rd Year, 5th Semister

# బాల్య స్మృతులు

ఆనాడు వేసిన చిన్న చిన్న అడుగులు,
నేడు వేస్తున్న ఆచితూచి అడుగులు,
నాడు నవ్వేను ముసి ముసి నవ్వులు,
నేడు ఆగలేక పోతున్న కన్నీళ్లు,
నాడు చూసిన రంగురంగుల యుగం,
నేడు చూస్తున్న రంగులు మారే లోకం,
నాడు ఉండెను ఎనలేని కలలు,
నేడు మిగిలేని చెప్పుకోలేని కలతలు,
నాడు అనుభవించాను మధురమైన చిన్నతనం,
నేడు అయ్యాను యుక్త వయసుకు సిద్ధం.

**ఆర్.శ్రేష్ఠ**
*బి.ఏ (ఈ. పి. పి)*
*క్రమ సంఖ్య:1058-21-111-024*

# ఫలితం

ఫలితం సులభం కాదు,
సులభంగా వస్తే అది ఫలితం కాదు
ఏ పని చేసిన కానీ కోపంతో,
అసూయ అహంకారంతో కాకుండా,
కరుణ, వినయం, భక్తితో చస్తే దక్కుతుంది
కష్టానికి ఫలితం న్యాయం దక్కుతుంది.

# మోసపు సమాజం

న్యాయం గెలుస్తుంది
గెలిచేది అంతా న్యాయం కాదు!
గెలవనిది అంతా అన్యాయం కాదు!
చూసినది అంతా నిజము కాదు!
చూడనిది అంతా అబద్ధము కాదు....
నేటి సమాజంలో ఎవరి ఆలోచనలు వారివే,
ఎవరు కుట్రలు వారివే
అందుచేత!
ఎల్లపుడు మనల్ని మనం నమ్మినట్లు
భక్తితో భగవంతుని నమ్మడం తప్పా
మోసపు సమాజంలో ఇతరులను నమ్మరాదు.

**పాల్లకంపల్లి అనూష**

*రూల్ నెంబర్ : 1058-21-405-121*

*బీ.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్*

*IIIrd ఇయర్, IV సెమిస్టర్*

# రైతు బాధ

రైతు కడుపు ఎండగా !!
అందరి కడుపు చల్లగా !!
రైతు బీడు భూమిని దున్నెగా
భూమిని సారవంతం చేసెగా
భూమిలో విత్తనం వేసెగా
పంట చేతికొచ్చేగా
ఆ పంటకు పెట్టుబడి రాలేదుగా
రైతన్న కంచంలో మెతుకు లేకపోయినా
అందరి కంచంలో మెతుకు ఆయెగా.

**ఎస్. పవిత్ర చందన**
*బీకాం జనరల్ మూడవ సంవత్సరం*
*క్రమ సంఖ్య : 105821401041*

# కోపం

కోపం కష్టాన్ని మరిచి ద్వేషిస్తుంది,
కోపం సహనాన్ని మరిచి,
కోపం మమకారాన్ని మరిచి,
ఇతరుల మనసుపై గాయాన్ని చేస్తుంది

# విలువైన ప్రేమ

జీవితంలో ప్రేమ అనేది విలువైనది
తల్లిదండ్రులు మనపై కోపాన్ని చూపిస్తే
ప్రేమ లేదు అని కాదు,
వారి సంతోషం దూరమవుతుంది అని,
తల్లిదండ్రులు మన యొక్క కన్నీరు చూసి
సాహసం గుర్తించి మనంలో ప్రేమ చిగురింపచేస్తారు.
బంధువులు మన సంపద, తెలివి చూసి ప్రేమిస్తారు.
అనుబంధంలో మన మార్పును స్వీకరించి
సంతోషాన్ని పెంచుతూ ప్రేమిస్తారు.
రక్త సంబంధంలో వ్యక్తిగత భేదాలు ఉన్న మనస్వత్వం
ఒకటైనప్పుడు బలపడుతుంది.
జీవులు మనలో మానవత్వాన్ని చూసి ప్రేమిస్తారు.

సమాజం మన సంస్కరణని చూసి ప్రేమిస్తారు.
స్నేహితులు మన వ్యక్తిత్వాన్ని చూసి ప్రేమిస్తారు.
కళాకారులు ప్రతిభ చూసి ప్రేమిస్తారు.
ప్రేమ అనేది అనేక రకాలు.
అన్ని రూపాలలో ప్రేమ ఉంటుంది.
కానీ ఆ ప్రేమ శాశ్వతంగా నిలవడానికి నమ్మకం ఉండాలి.
నమ్మకం ప్రేమ అనేది వేరు చేయలేనిది.
అందరి ప్రేమ జీవితంలో సమానత్వాన్ని చూపుతుంది.
ప్రేమ అనేది భావం కాదు ప్రేమ అనేది అనుభూతి.
ప్రేమ అనేది తీపిగా నిలిచే జ్ఞాపకం.
ఎంత కష్టంలో అయినా ప్రేమగా ఉంటే బాధలు దూరం అవుతాయి.

ప్రేమ అనేది కష్టాన్ని తీర్చే భావాన్ని కలిగిస్తుంది.
ప్రేమ అనేది కష్టంలో కూడా సంతోషంగా చూస్తుంది.
ప్రేమ అనేది కనుబొమ్మలో కనబడే ఆనందం.

## యోగ్యము

మన గురించి తెలుసుకునేవారు ఎందరో,
మన గురించి అర్థం చేసుకునే వారు ఎందరో,
మన యొక్క మార్పును స్వీకరించే వారు ఎందరో,
మన బాధను సంతోషంగా మార్చేవారు దొరకడం యోగ్యం.

# ఆనందం

ఆనందం అనేది పరిచయాల ద్వారా రాదు,
ఆనందం అనేది విజయం ద్వారా రాదు,
ఆనందం అనేది సిరుల ద్వారా రాదు,
ఆనందం అనేది ఆపదలో వారే కలను నెరవేర్చినప్పుడు
కలిగిన ఆనందం మరపురానిది.

# బంధం

బంధం అనేది జీవితానికి నీడ,
వెల్తురులో నీడ చూపుతుంది,
చీకటిలో కూడా నీడను చూపినప్పుడు,
బంధానికి ప్రేమ చిగురిస్తుంది.
జీవితంలో బంధాలు అనేకమైనవి,
బంధం కోపంలో ఉన్న మమకారాన్ని చూపుతుంది,
బంధం అనేది ఓర్పును పెంచుతుంది,
ఓర్పు అనేది చిరునవ్వును చిగురింప చేస్తుంది.
బంధంలో సహనం ఆనందాన్ని కలిగిస్తుంది,
బంధంలో అసాధ్యానికి చోటు లేదు
బంధం అనేది మమకారాన్ని కలిగిస్తుంది
బంధం అనేది ఆప్యాయతలను పెంచుతుంది

## పరిచయం

పరిచయం అనేది అనుభూతి,
కొన్ని కోరుకుంటే వచ్చే పరిచయాలు,
కొన్ని అనుకోకుండా వచ్చిన పరిచయాలు,
కానీ పరిచయం అనేది జీవితానికి పునాది.

## సమయం

అందర్నీ ఒకే చోట చూసిన సమయంలో ఆనందం కలుగుతుంది,
అందరూ మనవాళ్లే అని అనుభూతి కలుగుతుంది,
ఆ అనుభూతిలో మనం సంతోష సమయాన్ని అనుభవిస్తాం
కానీ ఆ సమయంలో అనుభూతి చెందిన
ఆనందం వెలకట్టలేనిది.

## గమ్యం

గమ్యం అనేది ఆత్మస్థైర్యానికి గుర్తింపు
జీవితంలో పరిచయాలు ఎన్నో,
ప్రతి పరిచయంలో అనుభూతులు ఎన్నో,
అన్ని అనుభూతులు అనుభవం జీవితానికి పునాది.
మానవుడు జీవితంలో లక్ష్యం కోసం నిర్ణయాలు ఎన్నో,
మరి ఇతరులను సలహాలు ద్వారా తీసుకున్న నిర్ణయాలు ఎన్నో,

లక్ష్యంలో నిర్ణయాలు లోపం సమర్థవంతంగా చేయాలని,
అప్పుడు నిర్ణయం అనేది బలపడుతుంది.
కాలం అనేది పరిస్థితులు మార్చిన కానీ మన ఆత్మస్థైర్యాన్ని మార్చదు,
కాలం అనేది ఓర్పుని నశించిన కాని ప్రశాంతత నశించనిది.

కాలం అనేది సహనాన్ని నశించిన సామర్థ్యాన్ని పెంచేది,
కాలం అనేది కష్టాన్ని మరిచి సంతోషాన్ని పెంచుతుంది.
ప్రశాంతతో ఆలోచిస్తే సంపాదించలేనిది లేదు,
ప్రశాంతతో కలిగిన అనుభూతి వర్ణించలేనిది,
దానితో కలిగిన చిరునవ్వు వెలకట్టలేనిది,
ప్రశాంతం అనేది గమ్యానికి అనేది పునాది లాంటిది.
మార్పు అనేది అనేక రకాలు,
మార్పు మనసును మార్చి దూరాన్ని పెంచుతుంది,
కానీ మాకు అనేది లక్ష్యానికి మార్గం చూపుతుంది,
లక్ష్యం చేర్చే మార్పు కీలకమైనది.

గమ్యం అనేది కష్టాన్ని భావిస్తే దూరమవుతుంది,
కానీ ఓర్పు ప్రేమతో చేస్తే దగ్గరవుతుంది,
లక్ష్యం అనేది సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపుతుంది,
ఓటమిని విజయంగా మార్చడంలో గమ్యానికి కీలకమైనది.

# నమ్మకం

జీవితంలో నమ్మకం అనేది కీలకమైనది,
నమ్మకం అనేది లక్ష్యానికి పునాది,
నమ్మకం అనేది ప్రేమను చిగురిస్తుంది,
నమ్మకం అనేది బంధాన్ని బలపరుస్తుంది.

# కోపం

కోపం అనేది కష్టాన్ని మరిచి ద్వేషిస్తుంది,
కోపం అనేది సహనాన్ని మరిచి,
కోపం అనేది మమకారాన్ని మరిచి,
ఇతరుల మనసుపై గాయానికి మూలమైనది.

**కల్కోటల లహరిక**
B.COM, CA (MSCs)

# నాన్న

నాన్న చిరునవ్వు నీ ప్రతి గెలుపు,
నాన్న తోడు నీ జీవితంలో ని మలుపు,
నాన్న ప్రతి అడుగు నీ అడుగులో ఒక అడుగు,
నాన్న ప్రతి కల నువ్వు కన్న కలే!
నీ జీవితం కోసం పాటుపడే వాడు నాన్న.
నీ కలలను నిజం చేసే వాడు నాన్న.
ప్రతి క్షణం ఒక జ్ఞాపకంగా నిలిచేవాడు నాన్న.
నీవు నాకై పడిన పాట్లు
గుర్తింపుగా నిలుస్తుంది నాన్న.

# రత్నాల వీణ

ఎంతో మంది వీరుల మరణం
నా యొక్క తెలంగాణ.
ఎన్నో పోరాటాల, సమ్మెల ఫలితం
నా యొక్క తెలంగాణ.
ఎందరో కవులు కలలు కన్న సాహిత్యం
నా యొక్క తెలంగాణ.
ఎందరో గాయకుల పాటల ఆవేశం
నా యొక్క తెలంగాణ.
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం
నా యొక్క తెలంగాణ
విప్లవ పోరాటపు వీర తెలంగాణ
నేను సైతం అన్ని కదం తొక్కిన తెలంగాణ ప్రజల వాక్కు
నా యొక్క తెలంగాణ కోటి రతనాల వీణ
దాశరథి కవితావాక్కులు నెరవేరిన నాతెలంగాణ
కాళోజి కలం రాసిన యాస నా తెలంగాణ
ఎందరో అమరులు కలలుగున్న రాష్ట్రం నా తెలంగాణ.

# ఓ కర్షకా

ఆ కొండ కోనలల వైపు పాదాలు చూపేవాడు రైతన్న.
ఉన్న ఊరిని కన్నతల్లిని విడువని వాడు రైతన్న.
సద్ది బువ్వ తీసుకుని, హలంతో దుక్కి దున్నే వాడు రైతన్న.
మీ చెమట చుక్కలే గుప్పెడు మెతుకులు రైతన్న
మెతుకు మెతుకు పై నీ పేరే ఓ రైతన్న.
నీవు పండించిన ధాన్యం ఆ దేవుని సన్నిధిలోని ప్రసాదం.
ఆ దేవుడి ప్రసాదాన్ని కళ్ళకు అద్దుకుని తినే వారు ఎందరో
కానీ నీ కన్నీళ్లను ఆపేవారు ఎవరు లేకపోయే ఓ రైతన్న.
ఎన్ని లక్షలు సంపాదించిన వాడైనా,
నీవు పండించిన ధాన్యమే లేకుంటే
వాళ్ళందరూ శూన్యమే కదా ఓ రైతన్నా.
పంచభక్ష్యాలు తినే వారు ఎందరు ఉన్నా
నిన్ను పట్టించుకోని సాయం చేసేవారు లేకపాయే ఓ రైతన్నా.
అయినా ఆ వెతుకులాట నీ బ్రతుకు అయిపోయే ఓ రైతన్నా
మరి ఆ దేవుడికి ఎందుకు తెలియదు ఇంటిలోని విషాదం రైతన్నా
ఉద్యోగాలకు సెలవులు ఉన్నా ప్రభుత్వం అంతా మూతపడిన
నీకు సెలవు లేకపోయినా ఓ రైతన్న.
దేశానికి అన్నం పెట్టే ఓ రైతన్న

నీ విలువ తెలిసి నీకు న్యాయం జరిగేదెప్పుడు ఓ రైతన్న.
రైతు బ్రతుకులు మారేది ఎప్పుడో ఓ రైతన్న,
ఈ ప్రజాస్వామ్య దేశంలో నువ్వు నమ్మిన ఆ మట్టి
చివరికి నీ జీవితం మట్టిపాలు అయిపోతుంది కదా ఓ రైతన్న.
రైతన్న నువ్వే రా రాజువు ఓ అన్న
దేశానికి వెలుగువు నీవే ఓ రైతన్న.
నువ్వు నూరేళ్లు చల్లగా ఉండాలి ఓ రైతన్న.

**పి. వాణి వర్ష**
*రూల్ నెంబర్ : 1058-21-405-123*
*B.Com (Computer Applications)*
*5 th Semester, 3 rd Year.*

# నోటు

నోటు ఓ నోటు
అన్నదమ్ముల్ని చేస్తావు ఎడబాటు
మనుషులున్ని చేస్తావు చెడుపాటు

జీవితాల్ని చేస్తావు తొందరపాటు
బీదవారికి నీ వల్ల కలిగే పెద్ద లోటు
ప్రపంచానికి నువ్వే ఒక వెసలుబాటు

**డి. కావ్య శ్రీ**
*గ్రూప్: BSC (MScs), 3rd year*
*రూల్ నంబర్:1058-21-467-054*

# ఓ మానవ

ఓ మానవా నీకు శక్తి ఎంతో
ఓ మానవా నీకు సహనం ఎంతో
ఓ మానవా నీకు జ్ఞానం ఎంతో
ఓ మానవా నీకు ధైర్యం ఎంతో

*బికాం జనరల్*
*మూడవ సంవత్సరం*
*క్రమ సంఖ్య : 1058-21-401-045*

# వృక్షము

ఓ వృక్షమా నీవే జగతికి ఆహారం.... ఆనందం....
నీవు అలా పెరుగుతుంటే పచ్చదనం పరిమళిస్తుంది
నీవు లేకుంటే జీవజాతికి అదో గతి
ఏం అవుతుందో ఎవరికి తెలుసు
అందుకే మనం వృక్షాలను పెంచుదాం.
ఆనందాన్ని పంచుదాం
ఆహారాన్ని పంచుదాం
అందాన్ని ఆస్వాదించుదాం
మనం మంచిగా మారుదాం
మరి ఎన్నో చెట్లను పెంచుదాం.

**నవ్య**
*బీకాం జనరల్ మూడవ సంవత్సరం*
*క్రమ సంఖ్య : 105821401038*

# మా పల్లె

అక్క, అన్న అంటూ అందరితో
బంధుత్వం కలుపుతోంది
పురుడుకైనా, చావుకైనా
ప్రతి గుండె కదులుతుంది
ప్రతి గడపా కదులుతుంది ఉరుములు, మెరుపులతో
కారుమబ్బులు కమ్ముకున్నాయి
వానచినుకులు మొదలయ్యాయి
చినుకుచినుకు కలిసి వరదై పారింది
నా పల్లె ఇప్పుడు
చూడముచ్చటగా తడిసి ముద్దయింది
వాగు వంక చేయి చేయి కలిపి
నదీమతల్లి తొక్కేపరవళ్ళు చూస్తుంటే
ఎంత ఆనందమో
వ్యవసాయం నా స్వంతం
పవర్ కేంద్రాలు జోరుగా సాగాయి
రోజంతా కరంటువచ్చి
బోరుబావికాడ రైతు
చెరువుగట్టు మీద రైతు
చల్లగా సాగేనుకాలం

అదునుచూసి దుక్కి దున్నంగ
పచ్చని పైరుల మైదానాలు
పరుగులెత్తే లేగ దూడల విన్యాసాలు
పిల్ల కాల్వలలో పిల్లల ఈదులాటలు
వీధి వెంట ఆప్యాయంగా పలకరింపులు
పల్లెలో ఎప్పుడూ ఉత్సాహమే
రావి చెట్టు క్రింది రచ్చ బండ
తెల్లవారుఝామున నిదుర నుండి తట్టిలేపే ...
కోడి కూతల వాకిళ్ళు....
మా ఇంటికి రండి అంటే మా ఇంటికి రమ్మనే ...
మంచి ముత్యాల ముగ్గులు లోగిళ్లు
ఎవరినైనా సేద తీరమని నీళ్ళు ఇచ్చే ....
మనసున్న మట్టి అరుగులు..
ప్రేమలకు బంధాలకు విలువనిచ్చి పలకరించే ...
చక్కటి చలువ చిరునవ్వులు..
కష్టం అంటే పదిమంది కూడి ఆసరనిచ్చే..
పాతకాలపు మొండి అభిమానాలు ...
అందానికి ఆనవాలుగా నిలిచి పులకరించి
పలకరించే మా పల్లె...

**గంజి మధురి**

*క్రమ సంఖ్య 1058-21-405-004*

*బి కామ్ కంప్యూటర్ అప్లికేషన్*

# ఓ కర్షక

బోర్లు ఎండిపోయి బోరు బోరున ఏడ్చావు
దున్నేశక్తి లేకపోయిన నాగలి పట్టావు
డబ్బు లేకపోయినా బంగారం తాకట్టు పెట్టావు
కరెంటు లేక చిక్కు చీకట్లలో బాధలు పడ్డావు
పండిన పంటకు దిగుబడి రేటు రాకపోయినా
నల్ల తుమ్మ కొమ్మకు వేలాడిన ఓ అన్నదాత
వ్యవసాయం మాత్రం వదులుకోవు ఎందుకు రైతన్నా?

**P Akshaya**
*Bsc( mscs) 3rdyear*
*Roll no: 105821467046*

# గర్భాలను తన్నిన కాళ్ళు

కడుపులోనుంచి బయటికి వచ్చిన ప్రతివాడు
ఆ కడుపునే తన్నాలని చూస్తాడు
రంగుతోనో, కులంతోనో, అహంకారంతోనో
తనకేం కావాలని అడగడం పెదవులకి అలవాటే
ఏం కావాలో తెలుసుకోవడం మాత్రం అర్థం కాని భాష

**P. ANJALI**
BA (EPP)
Roll no: 1058-21-111-006

# కురుక్షేత్ర యుద్ధపు వెన్నుపోటు

కురుక్షేత్ర సంగ్రామం, ' రాజ్యాధికారం కోసం కాదు', ధర్మం కోసం.

కత్తుల పోటు లేదు – బల్లెం పోటు లేదు...

రక్తపు జాడ లేదు...

కానీ, యుద్ధం జరుగుతుంది.

యుద్ధంలో యుద్ధం చేసేవారు సైనికులు,

ధర్మం కోసం ప్రేమతో యుద్ధం చేసేవాడు మనిషి అనిపించుకుంటారు.

నా చుట్టూ నిశబ్దం.. పద్మావ్యూహంలో అభిమన్యుడిలా ఒంటరినైయ్యాను... యుద్ధపు వెలుగులో ధర్మముకై ప్రేమ అనే ఆయుధంతో పోరాటం చేస్తున్నాను.....

కారు మేఘాలు అలుముకున్నాయి, ఆకాశం గర్జిస్తుంది...

యుద్ధ భూమిలో చీకటి,

సంధించే బాణాలలో యుద్ధం చేస్తున్నా కాని, సంధించే బాణాలు ఎవరివో తెలియదు... ఎదురుగా యుద్ధం చేసేది ఎవరు?

తప్పు ని ప్రశ్నించే ధైర్యం లేని వాళ్లు, తప్పుడు ప్రచారం చేసే అర్హత లేదు... ఆ అర్హతకు మించి చేసే యుద్ధాలే వెన్నుపోటు... వెన్ను పోటు పొడిచేదెవ్వరు...?

ప్రేమ యొక్క అర్ధన్ని అర్ధం చేసుకోలేనివారు అరిషడ్వర్గాలను అస్త్రాలుగా వాడుతారు.

ఆ అరిషడ్వర్గాలు పెను భూతములుగా మరి నన్ను అనిచివేస్తుంటే..., నొప్పి తెలుస్తుంది.

మనుసుని అర్ధం చేసుకోలేని మనిషి ఎంత పోరాటం చేసినా శాంతి శక్తిని అనుభవించలేదు

మనశాంతి లేనివారు ఎంత కాలం యుద్ధం చేయగలడు...

గెలుపు అని చెప్పుకోలేని యుద్ధం...

ఓటమిని ఒప్పుకోలేని మనసు.

ఎంత కాలం నిలబడగలదు?

నా చేతిలో ఆయుధం లేదు...

పోరాడే శక్తి లేదు...

కానీ.... మనస్సుని అర్ధం చేసుకోగలే ప్రేమ అనే ఆయుదస్త్రం ఉంది...

**B. SWARNA**
1058-21-405-125,
B. Com (CA).

# నాన్నా

నా చేతులకు చేయూతనిచ్చి,
తొలి నడకలు నేర్పించిన నాన్న
కష్టం చెప్పకుండ అడిగినవన్ని ఇచ్చావు
నువ్వు దాచిన డబ్బుల తోటి
నా కోసం నా లోకమే ఇచ్చావు
నా తోడు నీవే నాన్న
నీవే ప్రపంచం ప్రియమైన నా నాన్నా.

# విజయం

అవమానం ఎంతటిదైనా
అపజయం ఏపాటిదైనా
ధైర్యముంటే స్వాగతించె
విజమౌవును

కాలమనే కొలిమిలో
సానబట్టు మేధస్సును
బంగారు భవితకై
ఆలోచనలు మొలకెత్తెను

చేవలేని మాటలెందుకు
రసములేని రాతలెందుకు
కాలక్షేప కబుర్లతో
కాలమంత వృథా ఎందుకు

దిమ్మతిరిగె దెబ్బవెయి
దిక్కులన్ని దద్దరిల్లేలా
ఫిదా అయ్యి లోకమంత
నీ వెనుకే వచ్చునోయి

**– M.BHAVANI**
*BSC BZC [V SEM]*
*ROLLNO.105821445018*

# ప్రేమ

ప్రేమించినప్పుడు ధైర్యం ఉండాలి,
ప్రేమలో గెలుస్తామని నమ్మకం ఉండాలి,
ఓపించి పెళ్లిచేసుకోగలిగేంత సత్తా వుండాలి,
ప్రేమలో మోసపోతే ప్రాణాలు తీసుకోవాలనీకుంటే
ప్రేమించడం తప్పు,
భయంఉన్నచోట ప్రేమఉండదు,
ప్రేమ ఉన్నచోట భయం ఉండదు.

ప్రేమలో మోసపోతే
చనిపోవడం ఒక్కటే దారి కాదు
మన తర్వాత ఉన్న వారి మన చెల్లెలిని
తమ్ముడిని ప్రేమతో చూసుకుంటే
అప్పుడు నువ్వే మోసపోవడం కాదు
ప్రేమలో గెలిచిన వాడివి అవుతావు.

**గోరటి మాధవి**
*బి.కామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్)*
*1058-21-405-129*

# నిశీధినై

ఆశగా ఎదురు చూసే నా నయనలకీ ఏం తెలుసు
నువ్వు తిరిగి మరల నన్ను చూడవు అని

నిన్ను మనసారా కన్నయ్య అని పిలిచే నా అధరలకి ఏం తెలుసు
అలా పిలిచే అదృష్టం లేదని
నిన్ను సదా స్మరించే నా మనసుకి ఏం తెలుసు
నీ మనసులో నాకు స్థానం లేదని
నీతోఏడుఅడుగులువేయలనుకున్న నా పాదాలకి ఏం తెలుసు
మన తొలి అడుగులోనే వొదిలిపోతవని
నీ కోసమే కొట్టుకుంటున్న నా గుండె చప్పుడుకి ఏం తెలుసు
ఆ చప్పుడు ఆగిపోవడానికి కారణం నువ్వు అని

**ఎన్. మనిశరణి**

*1058-21-467-057*

# డబ్బు - ఇదో జబ్బు

మనిషి పుట్టడానికి కావాల్సింది డబ్బు
మనిషి పెరగడానికి సహాయపడేది డబ్బు
మనిషి చదువుకోవడానికి అవసరం అయ్యేది డబ్బు
మనిషి గౌరవాన్ని తూకం వేసేది డబ్బు
మనిషి పెళ్ళి పీటల మీద కూర్చోవాలి అన్నా
కావాల్సింది డబ్బు
మనిషి ప్రేమకు డబ్బు
మనిషి ఆపదకి కూడా డబ్బే
డబ్బు నీ మనిషి సృష్టించాడో
డబ్బే మనిషిని సృష్టించిందో అర్థం కాకుండా పోతుంది.

**కె.నవ్య**
*1058-21-467-020*

# స్త్రీ

సృష్టించే శక్తి ఉన్న రూపం బ్రహ్మ
సంరక్షించే శక్తి ఉన్న రూపం విష్ణు
అంతం చేయగల శక్తి ఉన్న రూపం శివ
ఆ మూడు శక్తులు కలగలిసిన రూపమే స్త్రీ.

**బి. విజయలక్ష్మి**
*BSc (MSCs)*
*IIIrd Year, 5th sem.*
*1058-21-467-024*

# జీవితం

ఏమిటో ఈ జీవిత ఆరాటం
ఎంత వరకో ఈ పోరాటం
నత్తనడకన సాగుతున్న ప్రయాణం
ఎప్పటికీ చేరేనో ఆ గమ్యం

**జె. అమృత వర్షిణి**
*BSc (MSCs)*
*III[rd] Year, 5th sem.*
*1058-21-467-039*

# అమ్మ

కడుపులో తన్నానని కసురుకోలేవు
కష్టమైన కడుపు నింపావు
చందమామను చూపిస్తూ గోరుముద్దులు తినిపించావు
కన్న పేగుకు కష్టమొస్తే కన్నీళ్లు కార్చావు
కష్టం తీరేలా కునుకు లేకుండా కష్టపడ్డావు
కూతురు పుట్టిందని సంతోషపడ్డావు
అంతులేని ప్రేమను పంచావు
మొదటి గురువుగా మాటలు నేర్పావు
బాధల్లో, సంతోషంలో తోడున్నావు
వెన్నంటూ పక్కన ఉండి ప్రోత్సహించావు
విడలేక మమ్ముల్ని విడిపోయావు

**బిందు ప్రియ**
*BBA, IIIrd Year,*
*1058-21-467-016*

# దీపం

గుడిసెల్లో గుడ్డి దీపం
మేడల్లో విద్యుత్ దీపం
భవనాల్లో ఎలక్ట్రిక్ దీపం
వెలుగులో కెల్లా విలువైనది స్నేహ దీపం

**బి. ఉపేంద్ర**
IIIrd Year, 5th sem.
1058-21-401-020

# దేనికి ఓటు

అబద్ధాలు చెప్పడం వల్ల
వచ్చే ఆపదలు కంటే...
నిజం చెప్పడం వల్ల
పుట్టే శత్రువులే ఎక్కువ
విలువ లేని వాళ్ళతో వాదించడం అంటే
మన విలువ తగ్గించుకోవటమే
ఎవరూ చూడలేదని తప్పుచేసినా
అందరూ చూస్తారని అప్పు చేసినా
అది నీ పతనానికి సంకేతం
నువ్వు అందరితో మంచిగా ఉన్నావని
అందరు అలాగే ఉంటారనుకోవడం అమాయకత్వం
శక్తి ఉన్నా సహనం ఎక్కువ ఫలితాన్నిస్తుంది
కొడుకు గుణం పెళ్ళి తర్వాత
కూతురు గుణం వయసులో ఉన్నప్పుడు
భర్త గుణం భార్య అనారోగ్యంతో ఉన్నప్పుడు
భార్య గుణం భర్త పేదరికంలో ఉన్నప్పుడు
స్నేహితుల గుణం కష్ట కాలంలో ఉన్నప్పుడు
అన్నదమ్ముల గుణం జగడాలలో ఉన్నప్పుడు
పిల్లల గుణం వృద్యాప్యంలో తెలుస్తుంది
నీకు కుదిరినపుడు కాదు
అవసరమైనపుడు చేసేది సహాయం.

**వై. స్నేహిత**
*B.Com Business Analytics*
*III[rd] Year,*
*1058-21-538-039*

# జనయిత్రి

అరుదైన రూపం అమ్మా
అమ్మ మది స్వచ్ఛమైనది
అమ్మ ఋణం తీరలేనిది
అమ్మ దీవెన దివ్యమైనది
అమ్మ ప్రేమ కమ్మనైనది
మనస్సుకి శాంతి అమ్మా...
నమ్మిన బంధం అమ్మా ...
నవమాసాలు మోసేది అమ్మా...
పురుటి నొప్పుల బాధ పడేది అమ్మా
తొలి నమ్మకం అమ్మా...
తొలి సంతోషం అమ్మా...
అంతులేని అనురాగం అమ్మా
అద్భుతమైన స్నేహం అమ్మా
రాత రాస్తాడు బ్రహ్మ
దేవుడు ఇస్తాడు జన్మ
కానీ, కంటికి రెప్పల కాపాడుతుంది అమ్మా...

**ఎం. శ్రావణి**
*B.Com (General) 3rd Year*
*IIIrd Year, 5th sem.*
*105821401007*

# అమ్మ ప్రేమ

నవమాసాలు తన గర్భంలో దాచి
అందమైన లోకానికి పరిచయం చేసింది అమ్మ
తను పస్తులుండి
నా కడుపు నింపింది అమ్మ
సీతలా ఎన్నో కష్టాలను తను అనుభవించి
మాకు సుఖాన్ని అందించింది అమ్మ
ఎన్నో కష్టాలను ఎదురుకుంది అమ్మ
కంటికి నిద్రలేని రాత్రులను తాను గడిపి
పల్లకి లాంటి సుఖాన్ని పంచింది అమ్మ
దేనితో పోల్చిన తనివి తీరనిది నీ ప్రేమ
ఎలా తేల్చి చెప్పనమ్మా నీపై నా ప్రేమ

**ఎ. మల్లిక**
*B.Com (G), IIIrd Year,*
*1052-21-401-002*

# నేస్తం

సూర్యుడు ఉదయించేది రోజు కోసం
పువ్వు పూసేది పూజ కోసం
తుమ్మెద పుట్టింది పరిమళం కోసం కాని
నేను పుట్టింది మన స్నేహం కోసం

**బి. హరిప్రియ**
*B.Com (Gen), IIIrd Year,*
*1058-21-401-022*

# దేవుడు

దేవుడు అంటే ఉన్నాడా
ప్రాణం ఇచ్చి తీస్తడా
తల్లి శోకం చూడరా
తల్లి బాధ తీరదా
పసి ప్రాణం అంటే లెక్కలేదా
నాలుగు ఏళ్ళ పసి ప్రాణం తీస్తావా
తల్లి కడుపు మీద కొడ్తావా
నిను నమ్మిన తల్లి గొంతు కోస్తావా

**టి. రమ్య**
*B.Com (Gen), IIIrd Year,*
*1058-21-401-049*

# చెట్టు

పరిచయం అనే చెట్టుకు
అనురాగం అనే నీరు పోస్తే
స్నేహం అనే పూలు
ఎల్లప్పుడు పూస్తాయి
పరిమళాన్ని పంచుతాయి.

**జి. స్నేహ**
*B.Com (Gen), IIIrd Year,*
*1058-21-401-012*

# వర్షం

ఓ వాన
నువ్వు అర్థం కావు మాకు ఎప్పటికైనా
ఎప్పుడొస్తావో తెలియదు ఎప్పుడుపోతావో తెలియదు
నువ్వు కరుణిస్తే పండుతుంది పంట
నువ్వు ఆగ్రహిస్తే మునుగుతుంది పంటంతా
నువ్వు రాకుంటే దొరకదు నీరు
నీవు రాకుంటే నీటి పోరాటం
నువ్వు ముంచెత్తితే లోకమంతా ఉండదు శాంతం
ప్రతి జీవికి నువ్వు అవసరం
కానీ తట్టుకోలేరు ఎక్కువైతే ఒక క్షణం
అసలు ఏంటో ఏమో నీ మాయ
కొంచెం చూపించు మాపై దయ

**దీపిక రెడ్డి**
*B.Com (Gen), III[rd] Year,*
*1058-21-401-005*

# స్నేహ బంధం

పువ్వుతో పోల్చకు వాడిపోతుంది
నీటితో పోల్చకు ఆవిరి అయిపోతుంది
సూర్యుడితో పోల్చకు మబ్బు పడుతుంది
నీడతో పోల్చకు మాయమైపోతుంది
కాలాలతో పోల్చకు మారుతుంది
చిన్ని చిరునవ్వుతో పోల్చుకో
చిరకాలం ఉండేది స్నేహబంధం

**బి. అపురూప**
*BA (EPJ), III[rd] Year,*
*1058-21-068-001*

# స్నేహం

క్షణాలు వేగంగా గడిచినా
కొన్ని క్షణాలు
మరిచిపోలేని మధురానుభూతులను
మిగులుస్తాయి
అలాంటి సుమధుర క్షణాల
జ్ఞాపకాల పరిమళాలు
మన స్నేహంలో ఎన్నెన్నో...

**టి. సరస్వతి**
*BSC, BZc, III[rd] Year,*
*1058-21-445-022*

# అమ్మ

లోకంలో మన తొలి ప్రేమ అమ్మ
తొలి నమ్మకం అమ్మ
మన సంతోషం అమ్మ
మన బాధ తన బాధగా
భరించేది అమ్మ
మన తొలి స్నేహం అమ్మ
అన్నీ తానై నిలిచిన మా అమ్మకి ఏమి ఇవ్వగలను
ఈ నా తొలి కవితను తనకి అర్పిస్తున్నాను.
ప్రేమతో నీ కూతురు వర్షిత...

# అమ్మమ్మ

అమ్మ తరువాత అమ్మవి నువ్వు
నువ్వు లేకుంటే ఎలా జీవించను
ప్రేమకి అర్థం అమ్మయితే
ఆ అర్థానికి పరమార్థం నువ్వు.
ప్రతిసారి ఇంటికి వచ్చినపుడు
నాకు గోరుముద్దలు తినుపిస్తావ్
నేను నువ్వు లేకుంట ఎలా జీవించను

నువ్వు నాతో ఉన్న ప్రతిక్షణం
మధురమైనది ఈ జన్మకి ఎలా మరువను
నువ్వు ఎపుడు అమ్మ కొట్టడానికి వచ్చినపుడు
నేను నీవెనుక దాక్కునేదాన్ని
నువ్వు నాపై చూపించిన ప్రేమ మర్చి
పోయేంత చిన్నది కాదు అమ్మమ్మ
నువ్వు లేకుండా ఎలా జీవించను
నువ్వు లేక నాతో 6 సంవత్సరాలు
అవుతుంది నువ్వు ఇక రావు అని
నేను నీతో మాట్లాడలేను అని ఎలా
జీర్ణించుకోను అమ్మమ్మ.

మళ్లీ జన్మంటు ఉంటే
నేను మళ్ళీ నీ మనవరాలుగా ఉండాలి
అని దేవుడిని కోరుకుంటున్నా అమ్మమ్మా
నువ్వు మాతో లేవనె నిజాన్ని
గ్రహించి గుండె నిబ్బరం చేసుకునేంత
గొప్ప మనసు లేదు... అమ్మమ్మా.

**జి. వర్షిత**
*BA (EPP), III[rd] Year,*
*1058-21-111-019*

# ప్రకృతి

నీలిగగనం తారాజువ్వలు
చినుకుల చిరుజల్లు రంగుల హరివిల్లు
పచ్చటి పైరులు... పారేటి జలాలు
పక్షుల కిలకిలలు ... పైరు గాలులు సవ్వడులు
ఎత్తైన కొండలు... లోతైన లోయలు
మంచు తుంపరలు... జాలువారే జలపాతాలు
కోయిలమ్మ కూతలు... కొండముచ్చు ఆటలు
పిచ్చుకమ్మ గూళ్ళు... కాకమ్మ కబుర్లు
లేడి పరుగులు... మయూరి నాట్యాలు
మృగరాజు వేటలు ... గజరాజు ఘీంకారాలు
తడిపొడి నేలలు.. జరపరపాకే జంతువులు

**పి.సుప్రియ**
*B.Com (Business Analytics),*
*III^rd Year,*
*1058-21-538-028*

# శాశ్వతం ఏది కాదు

శాశ్వతం ఏది కాదు
నీ వెనుక ఉన్న డబ్బు కాదు
నీ ముఖానికి ఉన్న సౌందర్యం కాదు
నీతో ఉన్న అధికారము కాదు
నువ్వే ఈ భూమ్మీద శాశ్వతం కాదు
ఇవన్నీ నీకెలా శాశ్వతం అవుతాయి
తల్లి గర్భమునుండి ఒక్కడివే వచ్చావు
భూగర్భంలో కలిసిపోతావు ఒక్కడిగా...
ఇది నిజం... నిజం... నిజం...

**జి. శ్రావణి**
*BSC, BZc, IIIrd Year,*
*1058-21-489-010*

# స్నేహం

నా చెలిమికి వెలుగు నువ్వు
నా శోకానికి వేకువ నువ్వు
నా చిలిపితానికి సాక్ష్యం నువ్వు
నా ఆశయానికి ఆజ్యం నువ్వు
నా భయానికి విరుగుడు నువ్వు
నా సహనానికి పరీక్ష నువ్వు
నా గుర్తులలో గమ్మత్తు నువ్వు
నా బాల్యానికి చిహ్నం నువ్వు
నా మనశ్శాంతికి మంత్రం నువ్వు
ఇంతకు ఎవరు నువ్వు
నా ప్రాణానికి ప్రాణమైన స్నేహానివి నువ్వు.

**పి. హాసిని**
*BSC, BZc, IIIrd Year,*
*1058-21-489-019*

# ప్రకృతి

ప్రకృతి నేడు...
సాంకేతిక మహమ్మారి ...
తల్లడిల్లే నా తల్లి
కరువాయే వనాలు మరుగాయే జంతువులు
అడుగారె జలాలు...
అంతరించే ఫలాలు
బీడుబారె భూములు...
వనాలాయే పొలాలు
ఊహలాయే పచ్చిక పొలాలు...
ఖరీదాయే
స్వచ్ఛటి గాలులు
బరువాయే బ్రతుకులు...
చేరువాయే కన్నీళ్ళు
బక్కచిక్కిన రైతులు...
గొడ్డుచాకిరి ఎద్దులు
మోయలేని బరువులు...
తీర్చలేని ఋణాలు
పరిష్కారమయ్యే పురుగుల మందులు
...పుస్తకాలూడిన యువతులు

ప్లాస్టిక్ వస్తువులు
ప్రాణాంతక వ్యాధులు
సెల్‌ఫోన్ టవర్లు
పిచ్చుకమ్మ సమాధులు
హైబ్రిడ్ ఉత్పత్తులు ...
అంతరించే ఆయుష్షులు
లోపించిన సహజత్వం
క్షీణించిన పటుత్వం
గతితప్పిన ఋతుక్రమం
మతితప్పెను
మన క్రమం అతివృష్టిలు... అనావృష్టిలు
తుఫానులు అతివృష్టిలు ...
భూకంపాలు .. సునామీలు
సుడిగుండాలు
ప్రళయాలు.. ప్రవాహాలు.. చెప్పకుంటూ పోతే కోకొల్లలు.

# అమ్మ

లోకంలో మన తొలిప్రేమ అమ్మా...
కనిపించని ఆ దేవుడికన్నా
కనిపించే అమ్మ మిన్న
సృష్టికి మూలం అమ్మ
ఈ జగమంతా అమ్మ
అంకిత భావము అమ్మ...
నాకు సొంతం అమ్మ...
గుడిలేని దైవం అమ్మ...
అమృతం కన్నా కమ్మని పలుకు అమ్మ...
నా హృదయం పలికే ప్రతీ మాట అమ్మ...
అందమైన అనుబంధం అమ్మా
అమృత వాక్యం అమ్మ
తామే చల్లనైన ఒడిలోనే
మొదలైంది నా యొక్క జన్మ.
అనురాగాన్ని పంచేది అమ్మా
మన భవిష్యత్తు గురించి ఆలోచించేది అమ్మా
లోకంలో ఏ వస్తువుతో పోల్చలేనిది అమ్మా ప్రేమా...
మన ఆకలిని తీర్చుతుంది అమ్మా..
కొనలేని వస్తువు అమ్మ
మనకోసం ప్రాణాలు అడ్డువేసి అయిన
మన ప్రాణాలు కాపాడుతుంది అమ్మా...
మనం తప్పుచేస్తే సరిదిద్దేది అమ్మా..
ఈ లోకంలో నిజమైన ప్రేమ అమ్మా...

# యువత భవిష్యత్తు ఎటువైపు

ప్రేమకు బానిస నేటియువత
యువత దారి ఎటువైపు?
ప్రేమకు బలహీనత నేటి యువత
ఆత్మహత్యే పరిష్కారమా!
ప్రేమకు ఆహుతి / బలి స్పందన
స్పందన మరణం నేటియువత మేలుకొల్పు
ప్రేమ అనే యువత వ్యసనాన్ని తరిమికొట్టడానికి
ఉద్యమించిన ఓ మహాప్రస్థానాన్ని ఈ
స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్.
గొప్ప ఉద్యమానికి నాంది
నీయొక్క విషాదం
ఆపద నిర్మూలన కొరకు 100కు డయల్
బాధ నిర్మూలన కొరకు - 108కు డయల్
ఆత్మహత్య నిర్మూలన కొరకు స్పందన
ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నెంబరుకు డయల్ చేయాలి
ప్రేమ మహమ్మారి
స్పందన ఇంట్లో విషాదం
ఆ విషాదం ఏ ఇళ్ళలో జరగకుండదు అని స్థాపించబడిన
ఈ ఉద్యమం నేటి యువత భవిష్యత్తు మార్గాలు

ఒక్క క్షణం ఆలోచించే విధంగా మేలుకొల్పే ఉద్యమం
ఈ స్పందన ఉద్యమం
నేటి యువత భవిష్యత్తు మార్గాలు నరికి వేయకుండా
పాటుపడే ఉద్యమం స్పందన ఉద్యమం
నీ మరణంతో పుట్టిన ఈ ఉద్యమానికి నాయొక్క జోహారులు.

# కృషి

అమ్మ తొమ్మిది నెలల కృషి
– ఒక జీవితం

నాన్న కృషి
– ఇంటి శ్రేయస్సు

ఉపాధ్యాయుల కృషి
– ఒక విజ్ఞానం

సమాజంలో జరిగే పరిణామాలు
– ఒక మనిషి జీవన మార్గాలు

మన లక్ష్యాన్ని ఛేదించడానికి వేసే
– అడుగులే మన జీవన మార్గాలు కావాలి !

# డబ్బు

డబ్బుమయం అయిపోయింది
ఈ జీవితం
డబ్బుమయం అయిపోయింది
ఈ భవిష్యత్తు
డబ్బుమయం అయిపోయింది
ఈ సమాజం
డబ్బుమయం అయిపోయింది
ఈ వ్యవస్థ
డబ్బుమయం అయిపోయింది
ఈ చదువులు
ఎదురించే గుణం ప్రతి ఒక్కరిలో వచ్చినపుడే
ఈ డబ్బుమయం లేని సమాజం చూడవచ్చు
యువత మేలుకొల్పే
డబ్బుమయం లేని భవిష్యత్తు చదువుల సమాజం కోసం

**పి. వాణి వర్ష**
B.com, CA
III[rd] Year, 5th sem.